VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705096

సంపుటి 27 సంచిక 11 | విజయవాడ 14—5—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9–20	9–80
మూడు నెలలు	27–60	29–40
ఆరు నెలలు	55–20	58–80
సంవత్సరం	110–40	117–60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

కండ్లకు రక్షణకలిగించి అందమును ఇనుమడింపజేయును

దర్బారు కాటుక

దర్బారు కాటుక, తిలకం తయారు చేయువారు:

రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.

ఏజెంట్లు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్‌ఏజెన్సీస్, విజయవాడ-1. ఫోన్: 71462.

జె. పి. కి చికిత్సపై దర్యాప్తు కమిషన్ పునర్ వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, మే 13

జయప్రకాష్ నారాయణ్‌కు చండీఘర్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ సంస్థలో చేసిన చికిత్సపై దర్యాప్తు చేసే కమిటీని ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించింది.

ఈ విషయమై దర్యాప్తుకు ఏకసభ్య కమిషన్‌గా వియమించ బడిన డాక్టర్ పిలి పోస్ కోషి రాజీనామా చేసిన పలితంగా ఆ స్థానంలో కర్నాటక మాజీ ఆరోగ్యమంత్రి డాక్టర్ నాగప్ప అల్వాను వియమించారు.

చండీఘర్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థలో తన కుమారుని శస్త్రచికిత్సకంగా లెక్చరర్‌గా వియమించడంవల్ల ఏర్పడ్డ వివాదం పలితంగా డాక్టర్ కోషి యిటీవల రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే.

డాక్టర్ కోషి రాజీనామాను ఆమోదించినట్లు నేడొక అధికార ప్రకటన తెలిపింది. సెప్టెంబర్ నాటికి నివేదికను సమర్పించాల్సిందిగా దర్యాప్తు కమిషన్‌ను కోరడం జరిగిందని ఆ ప్రకటన తెలిపింది.

జనతాపార్టీనాయకత్వంలో తీవ్రసంక్షోభం మణిపూర్ కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా

పార్టీనుండి హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ బహిష్కరణకు యత్నాలు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, మే 13

జనతాపార్టీ కేంద్ర నాయకత్వం, అనేక రాష్ట్ర శాఖలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

గత బుధవారం హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ కొడ్డిలో పార్టీనుండి బహిష్కరణను తప్పించుకున్నారు.

రాను న్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి బాగస్వామ్య పార్టీలమధ్య సీట్ల పంపిణీ సమస్య అనేకచోట్ల అవహ్యాకరమైన పరిణామాలకు దారితీసింది.

పార్టీ పరిధిలోనే వివాదాలను పరిష్కరించుకోవాలని పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, యితర అధికార్లు నిన్న రాత్రి పార్టీ కార్యకర్తలకు చేసిన విజ్ఞప్తి యీ విషయాన్ని స్పష్టపరుస్తుంది.

కొన్ని రాష్ట్ర రాజధానుల రాజకీయ వాతావరణాన్ని దెబ్బతీసిన కొన్ని ఘటనలు ఎంతో బాధ కలిగించాయని శ్రీ చంద్రశేఖర్ తదితరులు అన్నారు.

పార్టీపై తన ఆధిపత్యాన్ని ప్రకటించేందుకు గత బుధవారం శ్రీ చరణ్‌సింగ్ ప్రయత్నించినప్పుడు జనతాపార్టీదాదాపు చీలిపోయిందనే అనుకున్నారు అయితే ఉన్న స్థానాలో- ఆయన్ని పార్టీనుండి బహిష్కరించేందుకు జరిగిన ప్రయత్నాలు తాత్కాలికంగా చీలికను నిరోధించాయి.

జనతా పార్టీలో చివరికి విలీనం అయిందని తెలియచేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ స్వామినాథన్‌కు పంపించిన లేఖను ఎన్నికల కమిషన్ పైల్ నుండి శ్రీ చరణ్‌సింగ్ వెనక్కి తీసుకోవటంతో సంక్షోభం ప్రారంభమైంది.

వి.యల్.డి. విలీనాన్ని తెలియచేస్తూ పంపిన లేఖను వెనక్కి యివ్వవలసిందిగా కోరుతూ శ్రీ చరణ్‌సింగ్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఎటువంటి లేఖ రాయలేదని నిశాసనీయ వర్గాలు తెలిపాయి. అయితే టెలిఫోన్‌లో ఆదేశాలు జారీచేయటం ద్వారా అనధికారంగా విలీన నిర్ణయాన్ని తెలియచేసే లేఖను శ్రీ చరణ్‌సింగ్ వెనక్కు తీసుకున్నారు.

ఎన్నికల కమిషనర్ శ్రీ స్వామినాథన్ లేనందున డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ జాకబ్ వ్యక్తిగతంగా వి.యల్.డి. లేఖను శ్రీ చరణ్‌సింగ్‌కు ఇంటివద్ద అందజేశారు.

శ్రీ చరణ్‌సింగ్ చర్య తెలిసినవెంటనే ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, యితర జనతాపార్టీ నాయకులు, మంత్రులు తమ తీవ్ర అసమ్మతిని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఆ తర్వాత శ్రీ దేశాయ్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ జాకబ్‌ను పిలిచి తీవ్రంగా మందలించారు హోంమంత్రిని మెప్పించేందుకు ఎన్నికల కమిషన్ పైళ్ళను యిష్టంవచ్చినట్లు తీయటాన్ని విమర్శించారు. తప్పుచేసిన అధికారులపై తీవ్రమైన క్రమశిక్షణ చర్య లు తీసుకుంటానని కూడా శ్రీ మొరార్జి దేశాయ్ హెచ్చరించారు.

దీనితో వణికిపోయిన శ్రీ జాకబ్ వెంటనే చరణ్‌సింగ్ ఇంటికి వచ్చి తన కుంటూ వెళ్ళి తాను యిచ్చిన లేఖను తిరిగి యివ్వవలసిందిగా ప్రాధేయపడ్డారు. చివరికి ఎట్టకేలకు లేఖను వెనక్కుతీసుకోగలిగారు.

ఈ ప్రయత్నంలో విజయవంతమైన వెంటనే ఎటువంటి కాలయాపన చేయకుండా జనతాపార్టీని జాతీయ పార్టీగా నాలి పట్టిన రైతు చిహ్నంతో గుర్తిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

ఇది ఇలా వుండగా మరో వెపున పార్టీ అధ్యక్షులు శ్రీచంద్రశేఖర్ పరీక్షా వర్గ అత్యవసర సమావేశాన్ని ఆ రోజు సాయంత్రమే ఏర్పాటు చేశారు.

కార్యవర్గ సమావేశంలో శ్రీ చరణ్‌సింగ్‌ను బహిష్కరించే విషయం కూడ పరిశీలనకి వచ్చిందని తెలియచేసిన తర్వాత శ్రీ చరణ్‌సింగ్ లొంగిపోయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మరో వర్గం కథనం ప్రకారం హోం మంత్రి తర్యతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధానమంత్రి జూన్‌లో జరగవలసిన శాసనసభ ఎన్నికలను వాయిదావేసి ఏకైక వ్యాజ్యాన్నాయం చేపట్టాలనే వరకు వెళ్ళారు.

రాష్ట్రంలో ఉన్ని పరిశ్రమకు రు. 15 లక్షల కేటాయింపు

చేనేత శాఖ మంత్రి శ్రీ కేశవులు ప్రకటన

హైదరాబాద్, మే 13

రాష్ట్రంలో ఉన్ని పరిశ్రమకు వచ్చే 15 లక్షల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర వాణిజ్య, చేనేతశాఖ మంత్రి శ్రీ కె. కేశవులు నేడిక్కడ ప్రకటించారు

ఇక్కడ గాంధీజ్ఞాన మందిరంలో జరిగిన ఉన్ని పరిశ్రమ సహకారసంఘ అధ్యక్షుల, సభ్యుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉన్ని బోర్డును నెలకొల్పాలన్న రాష్ట్ర వెనకబడిన వర్గాల శాఖ మంత్రి శ్రీ కె. బి. నరసన్న సూచనమేరకు ఆమోదించారు. ఈబోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం జాబా మూలధనంగా రు 50 లక్షలమంజూరు చేయాలని శ్రీ నరసన్న సూచించారు.

ఈ బోర్డుకు కేంద్ర ప్రభుత్వం కూడా మాచింగ్ జాబా మూల ధనంగా మరో 50 లక్షలు యిస్తుందని శ్రీ కేశవులు వివరించారు. మంచి ఉన్ని లభించే 2 వేల గొర్రెల దిగుమతి ప్రతిపాదనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ కేశవులు తెలిపారు.

కరీంనగర్, వరంగల్, కర్నూలు, అనంతపురం హైదరాబాద్‌లలో శిక్షణం ఉన్ని మిల్లులను ప్రారంభించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు, ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో మాత్రం ఒక ఉన్ని మిల్లు వుంది.

గొర్రెలకు మెరుగైన దాణా సౌకర్యాలు కల్పించేందుకు తోడనలాని విజాంతక్కర ప్యాక్టరీకి చెందిన "ఎతుపుల దాణా యూనిటేమ" తన్ని సహకార సంఘానికి అద్దె కివ్వడానికి మహాసభను ప్రారంభించిన చక్కెర పరిశ్రమ, వెనకబడిన తరగతుల శాఖ మంత్రి శ్రీ కె. బి. నరసన్న సంక్షిప్త ప్రకటించారు.

ఉన్ని పరిశ్రమను పోత్సహించేందుకు రాష్ట్రబడ్జెట్‌లో కేటాయింపులను పెంచాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ విష్ణుదేవ్ కోరాడు.

సొసైటీ ఉపాధ్యక్షురాలు శాసనసభ్యురాలు శ్రీమతి కమల, శ్రీకడ్డుమ్యా ప్రసంగించారు.

ఉన్ని ఎక్స్ సొసైటీ అధ్యక్షుడు శాసన సభ్యుడు శ్రీ ఎన్. నరసన్న స్వాగతం చెబుతూ రాష్ట్రంలో, 40 లక్షలమంది కుర్చా తెగవెంచిన వారు అర్థికంగా సాంఘికంగా ఎంతో వెనుకబడి వున్నారని చెప్పారు.

మహాసభ విజ్ఞప్తి

రాష్ట్రంలో గొర్రెల పెంపకం దార్ల అభ్యున్నతికి బడ్జెట్‌లో కనీసం రు. ఒక కోటి కేటాయించాలని మహాసభ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ప్రతి జిల్లాలో ఒక్కొక్క ఉన్ని మిల్లును నెలకొల్పాలని ఉన్ని వస్త్రాల విక్రయానికి రిబేటు సౌకర్యం కల్పించాలని మహాసభ విజ్ఞప్తి చేసింది. కుర్చా తెగవారికి గృహ వసతి సౌకర్యాలు కల్పించాలని కూడా మహాసభ కోరింది. [వి. వి.]

ప్రధానిగా కొనసాగటంపై భుట్టోచే రిఫరెండం

ఇస్లామాబాద్, మే 13

పాకిస్తాన్ ప్రధాన మంత్రిగా కొనసాగుతుందా లేదా అన్న విషయాన్ని నిర్ణయించేందుకు రిఫరెండం నిర్వహిస్తానని భుట్టో నేడు ప్రకటించారు.

పాకిస్తాన్ రెండు నెలల రాజకీయ సంక్షోభ పరిష్కారానికి యిదొక్కటే పరైన, గౌరవప్రదమైన మార్గమని జాతీయ అసెంబ్లీకి భుట్టో తెలిపారు.

తమిళనాడు పి. సి. సి. కార్యవర్గ సభ్యులు ఆరుగురు రాజీనామా

ప్రధాన కార్యదర్శి శ్రీ వెడుమారన్‌తో సహా

మద్రాసు, మే 13

తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ ప్రధానకార్యదర్శులలో ఒకరైన శ్రీ పి. వెడుమారన్ నాయకత్వాన ఆరుగురు సభ్యులు నేడు కార్యవర్గానికి రాజీనామాచేశారు.

అఖిలభారత అన్నా డి. యం. కె. తో "సూత్రరహిత"మైన పొత్తు పెట్టుకొనేందుకు పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు శ్రీ వెడుమారన్ పత్రికా విలేకరులకు తెలిపారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని పంపానని శ్రీ వెడుమారన్ తెలిపారు.

అయితే తామంతా పార్టీలోనే వుండి తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ ప్రధానకార్యదర్శులలో ఒకరైన శ్రీ పి. వెడుమారన్ నాయకత్వాన ఆరుగురు సభ్యులు నేడు కార్యవర్గానికి రాజీనామాచేశారు.

అఖిలభారత అన్నా డి. యం. కె. తో "సూత్రరహిత"మైన పొత్తు పెట్టుకొనేందుకు పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు శ్రీ వెడుమారన్ పత్రికా విలేకరులకు తెలిపారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని పంపానని శ్రీ వెడుమారన్ తెలిపారు.

అయితే తామంతా పార్టీలోనే వుండి పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జి. కరుపయ్య

[మిగతా 2 వ పేజీలో]

ముంతా రాజకీయాలే రాజీనామాకుకారణం

శ్రీ మూపనార్ వెల్లడి

మద్రాసు, మే 13

రాష్ట్ర కాంగ్రెసులో మురా రాజకీయాలో విసిగిపోయి నందున రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నట్లు తమిళనాడు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జి. కరుపయ్య అన్నారు.

అయితే తామంతా పార్టీలోనే వుండి కమ్యూనిస్టుపార్టీ పొత్తుతో పోటీచేసే ప్రాంతపదకపై తాము ముందుకు వెళుతున్నామని వారిద్దరూ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం అనంతరం మధ్యాహ్నం వారు పత్రికల వారితో మాట్లాడారు.

కాంగ్రెసు అన్నా డి. యం. కె. పొత్తు భగ్నం కావడంలో బహుముఖ పోటీలు వచ్చే సూచన వుంది.

డి. యం. కె. తో తమ కెలాంటి సంబంధాలూ లేవని జనతాపార్టీ ప్రకటించింది. ఇప్పుడు రంగంలోని ప్రధానమైన పార్టీలు అన్నా డి. యం. కె. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, జనతా, డి. యం. కె.

అన్నా డి.యం.కె, కాంగ్రెస్ చర్చలు విఫలం

కమ్యూనిస్టు పార్టీతో పొత్తుకు యత్నిస్తామని కాంగ్రెస్ ప్రకటన

మద్రాసు మే 13

ఎన్నికల పద్ధతులపై అన్నా డి. యం. కె. కాంగ్రెసు చర్చలు నేడు యిక్కడ విఫలమయ్యాయి

"అసెంబ్లీ ఎన్నికలలో అన్నాడి ఎం కెతో పొత్తు వుండబోదు" అని మూపనార్ తమిళనాడు కాంగ్రెసు ఎన్నికల కమిటీ సభ్యులు అయిన శ్రీ వి. చిదంబరాండ్ చెప్పాడు

234 స్థానాలలో కేవలం 30 సీట్లు యిస్తామని అన్నా డి. యం. కె. అనడం పూర్తిగా అన్యాయం అన్నాడు గత లోక్‌సభ ఎన్నికలలో వచ్చిన ఒప్పందంలో కేటాయించిన 15 స్థానాల వారికిగా 90 అసెంబ్లీ సీట్లు యివ్వాలని కాంగ్రెసువారు కమిటీలో ప్రతి లోక్‌సభ స్థానానికి ఆరు అసెంబ్లీ సీట్లు వున్నాయి

"కాంగ్రెసు ముందు అన్యాయ మయిన షరతులు పెట్టడంలో అన్నా డి. యం. కె ఇతరులు ప్రధానికి గురి అయినట్లుంది" అని శ్రీ చెల్లపాండ్యన్ అన్నారు.

అన్నా డి. యం. కె. నాయకులు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌తో చర్చలకు కాంగ్రెసు నియమించిన త్రిసభ్యకమిటీకోరినప్పటికీ చర్చలకు ఆయన సిద్ధపడలేదని పత్రికా గోష్ఠిలో చెప్పాడు ఎన్నికల కమిటీ సభ్యుడు శ్రీ కె. టి. కె. కోసలరామ్ చెప్పాడు

కమ్యూనిస్టుపార్టీతో పొత్తు విషయమై తాము త్వరలో ఎరిపించగలమని ఆయన తెలిపాడు

మొత్తం 234 స్థానాలకూ, వీలయితే

కాంగ్రెస్ కార్యవర్గంలో ఇందిర, స్వరణ్‌సింగ్

15వ తేదీనుండి కేంద్రఎన్నికలకమిటీ సమావేశంప్రారంభం

న్యూఢిల్లీ, మే 13

శ్రీమతిఇందిరాగాంధీ, శ్రీ స్వరణ్‌సింగ్, మరో ఐదుగురిని కాంగ్రెస్ కార్యవర్గంలో అధ్యక్షులు శ్రీ బి. బ్రహ్మానందరెడ్డి నేడు నామినేట్ చేశారు.

ఏడుగురు పేర్లనూ ఒక పత్రికా గోష్ఠిలో ఆయన ప్రకటించాడు. మరో ఇద్దరి పేర్లను రెండు రోజులలో తెలుపగల నన్నాడు. కార్యవర్గానికి ఏడుగురు ప్రత్యేక ఆహ్వానితుల పేర్లనుకూడా ఆయన వెల్లడించాడు.

నూతనంగా ఏర్పరచిన కార్యవర్గం ప్రభావంగా రేపిక్కడ సమావేశ మవుతుందని శ్రీ రెడ్డి తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే విషయమై పార్టీ కేంద్ర ఎన్నికల కమిటి మే 15 నుండి యిక్కడ సమావేశ మవుతుంది.

ఆ సమయానికి పారీ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఈబోర్డుసభ్యులు గత వారంలో ఎ.ఐ.సి.సి ఎన్నుకున్న ఏడుగురితో కలిసి కేంద్ర ఎన్నికలకమిటీ ఏర్పడుతుంది.

నామినేట్ చేయబడిన మిగతా సభ్యులు శ్రీయుతులు కమలాపతిత్రిపాఠి, రామేశ్వరాగ్ నింగ్, వీరేంద్రవర్మ, ఖుర్షీద్ అమిద్‌ఖాన్, వి. వి. రాజు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకులు శ్రీ వై. బి. చావన్ కార్యవర్గ సభ్యులుగా వుంటారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీయుతులు డి. సి. మిశ్రా, మోహన్‌లాల్‌సుఖాడియా, మీరా ఖాశిం, విలియం సంగ్మా, కె. హెచ్. పాటిల్, కార్తిక్ ఓరన్, హితేంద్ర దేశాయిలను నియమించారు.

ప్రదేశ్ ఎన్నికల కమిటీలనునియమించే కార్యక్రమంలో మునిగి వున్నందున కార్య వర్గానికి సభ్యులను నియమించడంలో జాప్యం జరిగిందని అన్నారు.

ప్రధానకార్యదర్శుల నియామకాన్నిగురించి ప్రశ్నించగా శ్రీ బి. బి. రాజు ఒక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారని అన్నాడు.

ఒకరికంటే ఎక్కువ ప్రధానకార్యదర్శులు అవసరమని అన్నాడు. ప్రధాన కార్యదర్శులు ముగ్గురు లేక నలుగురు వుంటారని అన్నాడు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీచేసిన శ్రీ యుతులు విద్యాచరణ్ శుక్లారే, కరణ్‌సింగ్‌లు పూర్తి సహకారాన్ని, క్రియాశీలమైన తోడ్పాటును యిస్తామని హామీ యిచ్చారని అన్నాడు. కార్యవర్గ సభ్యులుగా వుండటానికి వారు తిరస్కరించారని అన్నాడు.

కాంగ్రెస్‌కు మాజీ మంత్రి రాజీనామా

రాంచీ, మే 13

కేంద్ర మాజీ డిప్యూటీ మంత్రి శ్రీమతి జహరాబాజై పాల్‌సింగ్(ఎం.పి.)కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

పత్రికావిలేకరుల సమావేశంలో ఆమె తన నిర్ణయాన్ని ప్రకటించారు. 1963 లో కాంగ్రెస్‌లో విలీనం చేయబడిన జార్ఖండ్ పార్టీని పునరుద్ధరిస్తానని ఆమె అన్నారు.

అస్సాం పరిశ్రమల మంత్రి రాజీనామా

గౌహతి, మే 13

అస్సాం పరిశ్రమల మంత్రి శ్రీ సి.ఎస్. పెరాన్ నేడు మంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి పోటీచేస్తున్నందున ఆయన రాజీనామా చేశారు.

ఈ దృష్ట్యా మంత్రి పదవిలో కొనసాగడం ఉచితంకాదనిభావించానని శ్రీ పెరాన్ విలేకరులకు తెలిపాడు.

దీనితో మంత్రివర్గ సభ్యులసంఖ్య 18 కి తగ్గింది.

జూన్ 17 న సాధారణ బడ్జెట్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 13

పార్లమెంట్‌బడ్జెట్ సమావేశాలు మే23కు బదులు జూన్ 11 న ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

1977.78 రైల్వే బడ్జెట్‌ను జూన్ 11 న, సాధారణ బడ్జెట్‌ను జూన్ 17 న ప్రతిపాదించ వచ్చునని తెలుస్తున్నది. లోక్‌సభ సమావేశం ఆగస్టు5 వరకు, రాజ్యసభ సమావేశాలు జూన్ 24 వరకు జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక పగటి ఉష్ణోగ్రత 112 ఫారిన్‌హీట్ డిగ్రీలు.

డీజిల్ ఆయిల్, కిరోసిన్ దిగుమతికి సత్వర చర్యలు

న్యూఢిల్లీ, మే 13

వచ్చిమాసియా నుండి 85 వేల టన్నుల హైస్పీడ్ డీజిల్ ఆయిల్, కిరోసిన్‌ను వత్వరమే దిగుమతి చేసుకోడానికి పెట్రోలియం మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటున్నది. స్వదేశీ ఉత్పత్తిలో హాటికి ఏదైనా కొరత ఏర్పడినట్లయితే అధిగమించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు.

గత ఏప్రిల్‌లో దిగుమతి చేసుకున్న 43 వేల టన్నుల హైస్పీడ్ డీజిల్ ఆయిల్‌తో పోల్చుకున్నట్లయితో ఈ నెలలో దిగుమతి చేసుకునే 77 వేల టన్నులకు ఇది అదనం అని అధికారవర్గాలు తెలిపాయి.

అన్ని అవసరాలను తీర్చడానికి గాను గరిష్ట స్థాయిలో అన్ని శుద్ధి కర్మాగారాలలో హ్రాడ్‌ను కొనసాగించడానికి చర్యలు కూడా తీసుకోవడం జరుగుతున్నదని మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి.

ఒకనెలపాటు మద్రాసు శుద్ధి కర్మాగారాన్ని దాదాపు 20రోజులపాటు హల్దియా శుద్ధి కర్మాగారాన్ని మూసివేయడంవల్ల గత ఏప్రిల్‌లో హైస్పీడ్ డీజిల్ ఆయిల్ ఉత్పత్తి మొత్తంగా పడిపోయింది.

గత నెల 25 వేల టన్నులకు పైగా అమ్మకాలు పెరగడంవల్ల కూడా హైస్పీడ్ డీజిల్ నిల్వలు పడిపోయాయి.

యు.పి.లో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల చర్చలు

సీట్ల పద్దుబాటుపై

అల్మోర్, మే 13

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సీట్ల పద్దుబాటుపై కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల మధ్య జరిగిన చర్చల్లో ఆంగీకారం కుదరలేదు. అయితేసమస్యా పరిష్కారానికి తిరిగి చర్చలు జరపాలని రెండు పార్టీలు నిర్ణయించాయి.

1974 ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి కేటాయించిన స్థానాల విషయంలో కూడా మారిన పరిస్థితులదృష్ట్యా పునఃపరిశీలన జరపవలసి వుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

రాజీనామాపై తుది నిర్ణయం కాంగ్రెస్‌పార్లమెంటరీబోర్డుదే

హైద్రాబాద్‌కు తిరిగిరాగానే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మే 13

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి ఉదయం ఢిల్లీ నుండి ఇక్కడికి తిరిగి రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "పార్లమెంటరీబోర్డు నిర్ణయానికి కట్టుబడి వుంటానని" మాత్రమే తిరిగి పునరుద్ఘాటించారు.

రాష్ట్ర మంత్రివర్గంలో మార్పుల విషయం, ఇతర పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి "నన్నేమీ అడగవద్దు చెప్పింది మాత్రమే వ్రాయండి" అని సమాధానమిచ్చారు.

మంత్రులు శ్రీ చేదోలు హనుమయ్య శ్రీ వి పురుషోత్తమరెడ్డి, రాజీనామా చేసినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ వెంగళరావు ఖండించాడు.

ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి గాంధీ మా నాయకులు, పార్టీ శ్రేయస్సును కాంక్షిస్తూ అమె యిచ్చే సలహాలను పాటిస్తానని అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు రేపు లేదా ఎల్లుండి ఏర్పడవచ్చు. వీలయితే ఈరోజే ఏర్పడవచ్చని శ్రీ వెంగళరావు చెప్పారు.

తాను, శ్రీ బ్రహ్మానందరెడ్డి కలసి శ్రీమతి గాంధీ నివాసంలో "చిన్న విషయమే" వార్త నిజం కాదని తెలియచేశారు.

కాంగ్రెసువారు కొందరు పార్టీనుండి తప్పుపంపాలా అన్న ప్రశ్నకు సమాధానంగా మన రాష్ట్రంలో అలాంటివారెవరూ లేరు. ధారణకేసంబంధించి కాంగ్రెసుపార్టీ ఎలాంటి నైనా విలువైన సలహాలు యిస్తుంది అన్నారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని, డాక్టరు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెస్ న్యూయార్క్‌లో ఒకరోజు, ఆంధ్రదేశంలో ఒక రోజు విశ్రాంతి తీసుకుంటారు.

సిక్కింలో కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

గాంగ్‌టక్ మే 13

సిక్కింలోని చెలన్‌ఫ్లాక్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ కె.బి అధికారి నాయకత్వాన కొంతమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ చోర్బా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనతాపార్టీలో చేరాలని నిర్ణయించి నందున వారి చర్య తీసుకున్నారు.

వి.సి.సి. ముఖ్యమంత్రి కలిసి జనతాపార్టీలో చేరాలని తీసుకున్న నిర్ణయం సూత్రరహితమైంది. ప్రజాతంత్ర వ్యతిరేకమైందని శాసన సభ్యులు శ్రీమతి హేమలత ఛాత్రి పేర్కొన్నారు.

జనతా పార్టీ నాయకులు పతాంకర్ మృతి

రాయిపూర్ మే 13

మధ్యప్రదేశ్ జనతా పార్టీ నాయకులు శ్రీ ఎతాంకర్ నేడు తిల్లాయి అస్వస్థతతో మరణించారు. ఆయన వయస్సు 69 సంవత్సరాలు

గత కొద్ది వారాలుగా ఆయన అస్వస్థతతో బాధపడుతున్నారు. ఆయన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అధ్యక్షులుగా వున్నారు.

యు. పి. లో జనతాపార్టీకి 5 వేల మంది రాజీనామా

లోక్‌తాంత్రిక్ జనతా కాంగ్రెస్ పేరిట కొత్తపార్టీ ఏర్పాటు

లక్నో, మే 13

పూర్వపు ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులు ముగ్గురు జనతా పార్టీకి రాజీనామా చేసి అఖిలభారత లోక్‌తంత్రిక్ జనతా కాంగ్రెసు' అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు.

కొత్త పార్టీలో 5 వేల మంది జనతా పార్టీ కార్యకర్తలు చేరారని ఒక సంయుక్త ప్రకటనలో శ్రీ మహ్మద్ హబీబ్‌ఖాన్, శ్రీ భరతేంధ్రశాస్త్రి తివారి, శ్రీ ప్యారేలాల్ అవస్థాలు తెలియ చేశారు.

నూతన పార్టీ స్థిరపరి సమావేశం నిన్న రాత్రి జరిగింది. పార్టీ అధ్యక్షునిగా శ్రీ మహమ్మద్ హబీబ్‌ఖాన్ ఎన్నికయ్యారు.

మే 16న జె. పి. స్వదేశ పయనం

సిస్సే మే 13

మే 16న స్వదేశం బయలుదేరి రావాలని శ్రీ జయప్రకాశ్‌కు అనుమతించారని అయనకు చికిత్స చేస్తున్న వైద్యులు విలేకరులకు తెలిపారు. ఆపరేషన్ అనంతరం ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని, డాక్టరు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెస్ న్యూయార్క్‌లో ఒకరోజు, ఆంధ్రదేశంలో ఒక రోజు విశ్రాంతి తీసుకుంటారు.

విశాలాంధ్ర

1977 మే 14 శనివారం

రొడీషియా సమస్యపై అనిశ్చిత పరిస్థితి

రొడీషియా (జింబాబ్వే) స్వాతంత్ర్య సమస్యకు తాజాగా అమెరికా, బ్రిటన్‌లు పరిష్కార మార్గాన్ని వెతుకుతున్నట్లు యిటీవలి పరిణామాలను బట్టి అర్థం అవుతున్నది. 1978 సెప్టెంబరు 24 న లాంఛన పూర్వకంగా స్వాతంత్ర్యం ప్రకటిస్తారట; ఈ వేసవి కాలంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వాతంత్ర్య ప్రకటన క్రమాన్ని పూర్తి చేస్తారట తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుతర్వాత ఎలాంటి బడుదుడుకులు లేకుండా చేయడానికి అమెరికా, బ్రిటన్‌లు తమ సైన్యాలను గూడా రొడీషియా రాజధాని సాలిస్‌బరీలో దింపుతారనిగూడా తెలుస్తున్నది. బ్రిటన్ విదేశాంగ శాఖ కార్యదర్శి మంత్రి డేవిడ్ ఓవెన్ ఇటీవల తూర్పు ఆఫ్రికాలోనూ, దక్షిణ ఆఫ్రికాలోనూ పర్యటించి ఆయా దేశాల నాయకులతో చర్చించి వచ్చిన అనంతరం, అలాగే లండన్‌లో అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్‌తో ఆయన సంప్రదింపులు జరిపిన అనంతరం యీ సరికొత్త పథకం ముందుకు నెట్టబడుతున్నది పైగా బ్రిటన్ అమెరికాలకు చెందిన ఒక ప్రతినిధివర్గం వచ్చేవారం రొడీషియా వెళ్ళి రాజ్యాంగ ఏర్పాటు, అత్యధికులైన ఆఫ్రికా జాతీయులకు పరిపాలనా బాధ్యత అప్పగించడం తదితర సమస్యలపై అన్ని పక్షాలతోనూ చర్చలు జరుపగలదని గూడా తెలుస్తున్నది.

సమస్య పరిష్కారానికి ఎన్నిపార్లయినా చర్చలు, సంప్రదింపులు జరపడంలో తప్పేమీ లేదు. కానీ జెనీవా మహాసభను భగ్నం చేయడంద్వారా, శ్వేతజాతి దురహంకార ప్రభుత్వం స్థానే అత్యధిక సంఖ్యాకుల పాలన ఏర్పాటు క్రమంలోనూ అపర సైంధవుడుగా అడ్డుపడుతున్న ప్రధాని ఇయాన్ స్మిత్ మొండి వైఖరి కొనసాగించేంతవరకు యీ సమస్య పరిష్కారం కాజాలదు. 1978లో స్వాతంత్ర్యం ప్రకటిస్తామని అంగీకరించి తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుపై అనేక అనంగతమైన కోర్కెలు కోరి, రక్షణ, పోలీసు శాఖలతోసహా ప్రధానమైన పదవులన్నీ తమకే కావాలన్న స్మిత్ ను అగ్రరాజ్యాలైన బ్రిటన్ అమెరికాలు ఏమీచేయలేకపోయాయి తిరిగి రాజ్యాంగ పరమైన చర్చలు అందులో బ్రిటన్‌తోపాటు అమెరికా భాగస్వామ్యం అంటూ నానా రకాల కోర్కెలు కోరుతున్నాయి ఇంతవరకు పెట్టుబడిగా పెట్టిన కోట్ల డాలర్ల రక్షణ, అక్కడి ప్రకృతి సంపదను దోచుకో తినడం మినహా రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై ఏ సంబంధంలేని అమెరికా రాజ్యాంగ పరమైన చర్చల్లో, స్వాతంత్ర్య ప్రకటన సంభాషణల్లో ఎందుకు పాల్గొనాలో అర్థంకావడం లేదని అనేక మంది ఆఫ్రికా దేశాల నాయకులతోసహా రొడీషియా స్వాతంత్ర్య పోరాట ప్రతినిధులు స్పష్టీకరిస్తున్నారు. రొడీషియా వలసపాలకులైన బ్రిటన్ వారి పరిస్థితి వేరని కూడా తెలియచేస్తున్నారు.

ఈ పూర్వరంగంలో, రాబర్ట్ ముగాబే, జోషువా ఎన్‌కోమాల నాయకత్వాన వున్న జింబాబ్వే దేశభక్తుల సంఘటన విమోచన ఉద్యమాన్ని తీవ్రతరంచేసి ఘన విజయాలు సాధిస్తున్న యీ తరుణంలో శాలిస్‌బరీలో సైన్యాన్ని దింపడం పిట్టతెగవు పిట్టతగవు పిల్లి తీర్చిన చందంగా వుంటుంది. అడుగూడిపోతున్న తమ స్థానిక కీలుబొమ్మ ప్రభుత్వాలను కాపాడాలన్న దురుద్దేశంతో, విముక్తి పోరాటాలను అణచివేయాలన్న దుష్ట సంకల్పంతో ప్రపంచంలో అనేకవోట్ల సామ్రాజ్యవాదులు వారి అనుచరవర్గం ఎంతటి నీచానికి ఒడిగట్టారో ప్రపంచ ప్రజలకు తెలియనిది కాదు. ఈనాడుకూడా అమెరికా బ్రిటన్‌లుయిదే వ్యూహంతో ముందుకు వస్తున్నాయి ఆఫ్రికాలో వేలకోట్ల డాలర్ల పెట్టుబడులను రక్షించుకోవడానికి, యింకా ఆఫ్రికా ప్రజల రక్తమాంసాలను పీల్చి పిప్పిచేయడానికి జరిగే అంతర్జాతీయ కుట్రను జింబాబ్వే ప్రజలు ఏ మాత్రం సహించరు. 6 లక్షలమంది ఆఫ్రికా జాతీయులపై కేవలం 2 లక్షల 70 వేల మంది శ్వేత జాతీయులు పెత్తనం చెలాయించే, పాలన కొనసాగించే దుస్థితిని నివారించి అధిక సంఖ్యాకులకు సంపూర్ణ స్వాతంత్ర్యం ప్రకటించితేనే యీ సమస్యకు సరైన పరిష్కార మార్గం కలుగుతుంది. అంతేకాని శిఖండులను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుకోవాలనే ప్రయత్నంలో ఎవరున్నా ఆశాభంగం తప్పదు.

సోవియట్ యూనియన్ నాయకులు, క్యూబా ప్రధాని కాస్ట్రోలు జరిపిన సుహృద్భావ పర్యటనల ఫలితంగా పలు ఆఫ్రికా దేశాలలో వస్తున్న సానుకూల పరిణామాలు, ప్రదర్శితమౌతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువను నిరోధించడానికి అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాల కపటోపాయాన్ని గూడా ఈ సందర్భంగా జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నది కిరాయి మూకలు, కీలుబొమ్మ సైన్యాలు ఎంతటికైనా తెగిస్తాయన్న విషయాన్ని గమనించడానికి ఆఫ్రికా దేశమైన జైరేను తాజా ఉదాహరణగా తీసుకుంటే పరిస్థితి అర్థం అవుతుంది.

జనతా పార్టీలో ఐక్యతకై చంద్రశేఖర్ ప్రభృతుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13

పార్టీ పరిధిలో వే విధేదాలు పరిష్కరించుకొని ఐక్యతను కాపాడవలసిందిగా జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ యితర ఆఫీస్ బేరర్లు నిన్న పార్టీ కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు.

హింసాయుత, అసహ్యకరమైన ఘటనల వల్ల వియంత్రృత్వం కొనాలనుకునేవారే లాభపడతారని పార్టీ అనుయాయులకు బహిరంగ విజ్ఞప్తి చేస్తూ జనతాపార్టీ నాయకులు పేర్కొన్నారు

ఐక్య పార్టీగా జనతాపార్టీ నవిచేయాలని, పరివర్తన దశలో అనేక సర్దుబాటు చేసుకోవలసి వుంటుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిటి పట్యాలపై కొంతమందికి మినహాయింపు యిస్తున్నప్పటికి అందరిని సంతృప్తి పరచడం సాధ్యం కాదని వారు తెలిపారు,

పార్టీ ఆఫీస్ బేరర్ల తరపున విజ్ఞప్తిని పార్టీ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ మధులిమాయే విడుదల చేస్తూ సమస్యలు స్పష్టంకకుండా పార్టీని సరైన మార్గంలో నడిపించేందుకు సహకరించ వలసిందిగా జనతాపార్టీ అనుయాయులకు ముఖ్యంగా యువకులకు తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

కొన్ని రాష్ట్ర రాజధానులలో రాజకీయ రంగాన్ని కలుషితం చేసిన విస్తృత ఘటనలు ఎంతో బాధ కలిగించాయి వియంత్రృత్వ ప్రమాదమింకా పూర్తిగా తొలగిపోలేదు. ఇక అత్మ సంతృప్తికి తావు లేదని ఇటీవల ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఎమర్జెన్సీ అత్యాచారాలకు బాధ్యులైన వారింకా పశ్చాత్తాప పడడంలేదు.

అభ్యర్థుల ఎంపికకు జనతా కార్యవర్గం ఏర్పరిచిన మార్గదర్శక సూత్రాలు పార్టీ కార్యకర్తలను సంతృప్తి పరుస్తాయని ఆశిస్తున్నాం.

శేషం 12 రోజుల క్రితం ఏర్పడిన జనతాపార్టీ క్రమశిక్షణాయుతమైన సంస్థగా రూపొందవలసిన కాంక్షిస్తున్నాం. జనతా కౌన్సిల్‌లో యువకులకు స్థానముంది.

జైపూర్, లక్నో కొట్లాటలు

జైపూర్, లక్నోలో కొంతమందిని కొట్టిన ఘటనల దృష్ట్యా ఈ విజ్ఞప్తి చేశామని శ్రీ మధులిమాయే పత్రికలకు వారికి చెప్పారు.

కొన్ని సమస్యలపై విరసన వ్యక్తం చేసే పద్ధతులున్నాయి. కాని హింసాకాండ పనికిరాదన్నారు.

శతవధిని తొలగించే సమస్యలేదు

ఒరిస్సా తదితరచోట్ల ప్రచారంగా ఎన్నికల కమిటీలో ప్రజాస్వామ్య కాంగ్రెస్ వాదుల రియామకంవల్ల వచ్చిన ఇబ్బందులు గురించి ప్రస్తావించారు. జనతాపార్టీలో సి ఎఫ్ డి బ్లాకు కావాలని అందరూ అనుకున్నారు. కనుక ఇబ్బందులువస్తే చక్కదిద్దు కోవాలన్నారు.

ఒరిస్సా ఎన్నికల కమిటీ నుండి వందిసీ శతవధిని తొలగించే సమస్యలేదని "మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు

ఉత్తరప్రదేశ్ ఎన్నికల కమిటీపునర్వ్యవస్థీకరణగురించి గానీ, కమిటీలో మరి కొంతమందిని చేర్చే విషయమైగానీ ఎలాంటి వ్యతిపాదనా రాలేదన్నారు.

అభ్యర్థుల ఎంపికలోపార్టీ వుంచిన మార్గదర్శక సూత్రాలనుండి వేరుపడితే పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌తో సంప్రదింపుల ద్వారా పరిశీలకులు వాటిని సవరిస్తారని మధులిమాయే అన్నారు.

కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యులకు గానీ, ఎమర్జెన్సీ అత్యాచారాలలో పాత్ర ఉన్నవారికి గానీ టికెట్ ఇచ్చేది లేదన్నారు.

మరో ప్రశ్నకు సమాధానంగా దినేష్ సింగ్ జనతాపార్టీలో చేరాలనుకుంటే ఆయనకు స్వాగతం. కానీ ఆయన దరఖాస్తు చేసినట్లు లేదన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా

లక్నో మే 13

ఉత్తర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు, శ్రీ గోపాల్‌దత్ ఓజా కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసినట్లు ఉత్తరప్రదేశ్ పి. సి. సి. ఒక ప్రకటనలో తెలిపింది.

ప్రేమ్‌కాశ్యప్ సోజ్ రాజీనామా

మధ్యప్రదేశ్ విధాన సభ మాజీసభ్యులు శ్రీ ప్రేమ్‌కాశ్యప్ సోజ్ కాంగ్రెసుపార్టీకి రాజీనామా చేశారు. ఆయన ప్రముఖ కవి కూడా. శ్రీబ్రహ్మానందరెడ్డిని కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోవడం వలన యిటీవల ఘటనలనుండి కాంగ్రెసు ఎటువంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. శ్రీ కాశ్యప ఉర్దూ అకాడమీ సభ్యులు.

సూతన విద్యా విధానంపై నిపుణుల సమావేశం

న్యూఢిలీ మే 13

విద్యా విధానంపైన నూతన ఆదేశిక సూత్రాలను రూపొందించడానికిగాను నిన్న ఉదయం ఇక్కడ నిపుణులతో సమావేశం జరిగినట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. పి. చుందర్ నిన్న రాత్రి తెలియజేశారు.

రాత్రి ఆకాశవాణి స్పాట్‌లైట్ కార్యక్రమంలో పాల్గొని, విద్యా విధానాన్ని సమీక్షించే సమయం అసన్నమైందన్నారు. విద్యా విధానంపై సమీక్షించేందుకు జనతా పార్టీ ప్రణాళికలో వాగ్దానం కూడా చెయ్యడం జరిగింది.

విద్యార్థులు తమ అభిరుచులకు కొంత సమయాన్ని కేటాయించేందుకు వీలుగా పుస్తకాల భారాన్ని తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

విద్యార్థుల అశాంతి సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యగా తయారైంది. ఈనడుమ విద్యారంగంలో కొంతవెనక్కొచ్చిందంటే అన్ని వర్గాలవారు భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. సమోజనపద్ధతిని ప్రజా పద్యమంగా తీసుకుని ఎదుర్కోవలసి వుంటుందని చెప్పారు.

రాజకీయ ఖైదీల విడుదలకు ప్రభుత్వం కట్టుబడి వుంది

శ్రీ ఫెర్నాండెజ్ వెల్లడి

బొంబాయి, మే 13

రాజకీయ ఖైదీలందరిని విడుదలచేసేందుకు జనతాపార్టీ ప్రభుత్వం కట్టుబడి వుందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

అయన ఇక్కడ ఎఫ్ గిల్డు ఆఫ్ ఇండియావారు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, సక్రమైన, ఆనంద్‌మార్గ్‌లాంటి సంస్థలు తన దృష్టిలో వున్నాయని చెప్పారు. ఈ ఖైదీలంతా వివిధ సెక్షన్లక్రింద అరెస్టు చెయ్యబడ్డారు. వీరందరిని విడుదల చేసేందుకు ఆలస్యం జరుగుతున్నదన్నారు.

ఇటువంటి ఖైదీలు దేశవ్యాపితంగా 11 వేలమంది 30వేల మధ్యలో వుండవచ్చునన్నాడు. మీసాకింద అరెస్టుచేసినవారిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందన్నారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని విడుదల చెయ్యకపోతే కేంద్ర ప్రభుత్వం ఏమీ చెయ్యలేదన్నారు.

"వేతనాలు, దరల విధానాన్ని త్వరలో మీరు పొందవచ్చు" అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వ్యాపారులు పక్షపాతంగా వ్యవహరించారని లేకపోతే ప్రజలు బయటకు వస్తారు అని ఆయన చెప్పారు.

సి.డి.ఎస్. పైన విచిత్ర జడ్జాన్ యూనియన్ పతిపిదనతో ప్రభుత్వం సంప్రదించినట్లు చెప్పారు.

పి. డి. ఎస్. చెల్లింపక పోవడంపై కార్మికులు చేస్తున్న ఆందోళనను అతినందించాడు, పి డి. ఎస్. నుండి వచ్చిన మొత్తాన్ని ఒకేసారి ఆర్థిక రంగంలో పెట్టుబడులు పెట్టడంవల్ల అది ఒక సమస్యగా తయారైందన్నారు.

ఇరాన్ తీసుకోవలసిన చర్యలు వాటికి సంబంధించిన వారితో చర్చలు జరపవలసిన అవసరం వుందన్నారు. దేశంలో జైళ్ల సంస్కరణ అత్యంత అవసరమని చెప్పారు.

బొంబాయినుండి ఢిల్లీ వెళ్ళేటా మార్గంలో రత్నాం స్టేషన్ వద్ద శ్రీ ఫెర్నాండెజ్ ప్రసంగించారు.

జనతాపార్టీ ప్రభుత్వం తాను చేసిన వాగ్దానాలను నెరవేర్చేందుకు శక్తికొద్దీ ప్రయత్నిస్తుంది. "అయితే మేము ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలులో విపరీతంచెందితే వెంటనే ప్రభుత్వం నుండి బయటకువస్తాం" అన్నాడు

దరల పెరుగుదల మొదలు అంతోటన వ్యక్తంచేస్తూ, ఇదంతా గత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల మూలంగానే జరుగుతుందన్నాడు.

మాడపాటి, మఖ్దూంల విగ్రహాలు నెలకొల్పాలి

హైదరాబాద్, మే 13

హైదరాబాద్ నగర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ వెంకటేశ్, విద్యార్థి పెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాంరెడ్డి నిన్న ఈ క్రింది ప్రకటన చేశారు.

జంటనగరాల్లోని ప్రముఖులు ముఖ్యమంత్రిని కలుసుకుని శ్రీ పొట్టి శ్రీరాములు, స్వామీరామానందతీర్థ, పండిత్ నరేంద్రజీల విగ్రహాలను నెలకొల్పవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. పై విగ్రహాలతో పాటుగా తెలుగు పునరుజ్జీవన నవయుగ వైతాళికుడు ఆంధ్ర పితామహుడైన శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రముఖ కవి, రాజకీయ నాయకులు శ్రీ మఖ్దుం మొహియుద్దీన్‌ల విగ్రహాలనుకూడా నెలకొల్పవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆంధ్ర పితామహుని జీవితం తెలంగాణా ప్రజల సాంఘిక సాంస్కృతిక జీవనంలో ప్రత్యేకించి హైదరాబాద్ నగరంలో గత నిడు దశాబ్దాలుగా ముడి పడి వున్నది. ఆయన గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రారంభించి నిజాం ప్రభుత్వంచేత అనుమతించబడ్డాడు. తెలుగును చులకనగా చూసి ప్రభుత్వం కూడా విడుదల్చావలిసిన సమయంలో తెలుగు భాషను ప్రదారంలోకి తీసుకొని వచ్చారు.

నిజాం పరిపాలన కాలంలో ప్రజాతంత్రయుత, కార్మిక వ్యవస్థమానికి పైతాకులు శ్రీ మఖ్దుం మొహియుద్దీన్. ఆయన ప్రభ్యాతి చెందిన ఉర్దూ కవి. దేశవ్యాపితంగా ఆయన పేరు పొందాడు. హైదరాబాద్ నగరం గర్వించదగిన కవి ఆయన.

వారి విగ్రహాలను నెలకొల్పడం జ్ఞానక చిహ్నమే గాకుండా మన సాంప్రదాయాన్ని గౌరవించినట్లవుతుందని మేము నమ్ముతున్నాం. అని వారు తమ ప్రకటనలో తెలిపారు. కనుక వారి విగ్రహాలను నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

తరుణకాంతి ఘోష్ జనతాపార్టీలో చేరిక

కలకత్తా, మే 13

పశ్చిమ బెంగాల్ హోం శాఖ మాజీ మంత్రి శ్రీ తరుణ్‌కాంతిఘోష్ జనతా పార్టీలో చేరినట్లు తెలుస్తున్నది

జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ విజయసింగ్‌నహార్ ఢిల్లీనుండి తిరిగివచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జనతాపార్టీలో చేరాలని భావిస్తున్నట్లు శ్రీ కాంతిఘోష్ పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌కు రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ పి. టి. పేన్‌కు లేఖలు వ్రాశారని అన్నాడు. జనతాపార్టీ కేంద్ర కమిటీ ఆయనకు సభ్యత్వం యివ్వాలని సిఫార్సు చేసిందని అన్నాడు.

దేశంలోని ప్రతి పౌరుడు జనతాపార్టీ సభ్యత్వం పొందవచ్చునని ఆయనన్నాడు. అయితే వెంటనే అటువంటి వారికి ప్రధాన మయినవదని యివ్వబోమని అన్నాడు.

అసెంబ్లీ ఎన్నికలలో తాను పోటీ చేయబోనని శ్రీ తరుణ్‌కాంతిఘోష్ తన లేఖలో తెలిపారని అన్నాడు.

తీవ్ర నిరసన

శ్రీ ఘోష్ జనతాపార్టీలో చేరుతున్నట్లు వార్త తెలియగానే జనతాపార్టీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు.

జనతా పార్టీలో అవాంఛనీయ శక్తుల ప్రవేశాన్ని ప్రతిఘటిస్తానని ధాత్రవరిషత్ అధ్యక్షులు శ్రీ పనక్ మజుందార్ తెలిపాడు.

శ్రీయుతులుతరుణ్‌కాంతిఘోష్ గోపాల్ దాస్‌నాగ్‌లు వంటి వారిని పార్టీలో చేర్చుకోరాదని ప్రధాని శ్రీ దేశాయ్‌కి, పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌కు ధాత్ర పరిషత్ టెలిగ్రామ్‌లు పంపింది.

కేరళలో భీతావహ వాతావరణం

సంబూద్రిపాద్ ఆరోపణ

తిరువనంతపురం, మే 13

ప్రభుత్వానికి సహకార మివ్వాలని ముఖ్యమంత్రి శ్రీ ఆంథోని చేసిన విజ్ఞప్తిని "తగురీతిగా పరిశీలించగలమని, అయితే రాష్ట్రం ముందు ఉన్నదున్న ప్రధాన సమస్య "భీతావహ వాతావరణం" అని మార్క్సిస్టు నాయకులు శ్రీ ఇ. ఎం. ఎస్. సంబూద్రిపాద్ అన్నాడు.

హత్యా నేరారోపణ చేయవలసిన వ్యక్తులను రక్షించేందుకు అధికార బృందం సంఘటన సంఘాన కమిటీ యత్నిస్తోందన్నాడు. రాష్ట్ర సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరుతూ ముఖ్యమంత్రి అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నాడు.

రాజన్ కేసు వేడుగా జరిగిన ఒక ఘటన మాత్రమే నని, ఆ విషయంలో ప్రభుత్వం చేతనయినంతగా చేసిందనే అభిప్రాయం కలిగిందదానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పాడు.

కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ పథకం

కేరళ కార్మిక సంక్షేమ బోర్డు నిర్ణయం

తిరువనంతపురం, మే 13

వచ్చే విద్యా సంవత్సరంనుండి కనీసాల విద్య సభ్యసించే కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ పథకాన్ని కేరళలో ప్రవేశపెడతాడు. పై మేరకు కేరళ కార్మికసంక్షేమ విధి చట్టంక్రింద ఆ నిధులను నిర్వహణకు ఏర్పాటు చేసిన బోర్డు నిర్ణయించింది.

ఈ బోర్డు నిన్న ఇక్కడ ప్రథమంగా సమావేశమై పై నిర్ణయం చేసింది.

స్కాలర్‌షిప్ పథకానికి సంబంధించిన నివేదికలను రూపొందిస్తున్నట్లు బోర్డుచైర్మన్ శ్రీ పి. వి. శంకర్‌నారాయణన్ నిన్న పత్రికా విలేకరులకు తెలియ జేశారు.

నెలకు రు. 400 లకు లోపుగా వేతనం తీసుకుని వుద్యోగం చేస్తూ మృతిచెందిన వారిపై ఆధారపడివున్న వారికి రు. 500 ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కూడా బోర్డు నిర్ణయించింది.

కేరళ కార్మికశాఖ మంత్రి శ్రీ ఉమెన్ దాండి కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఫ్యాక్టరీలోను, తోటలోను, వ్యాపార సంస్థల్లోను, మోటార్ ట్రాన్సుపోర్టు రంగంపున్న సంస్థల్లోను, నెలవులు గడిపే ప్రదేశాల్లోను, కార్మికుల పిల్లలు పాఠశాల విద్య సభ్యసించడానికి, కార్మికుల పిల్లల్లో క్రీడాభివృద్ధికి కార్మిక సంక్షేమనిధిని ఎర్పాటు చేశారు.

కేరళ కార్మికశాఖ మంత్రి ప్రతి నెల తన వేతనంలో రు. 100 ఈ నిధికి అందచేసేందుకు నిర్ణయించారని బోర్డు చైర్మన్ శ్రీ శంకర్‌నారాయణన్ తెలిపారు. సంవత్సరం మొత్తంమీద ఈ నిధికిగాను రు. 10 లక్షలు వస్తాయని చెప్పారు.

నెలవు శిబిరాలను నడిపేందుకు, తదితర పథకాలు అమలుజరిపేందుకు ప్రభుత్వం ఉదారంగా డబ్బుకేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిధి సమకూర్చడానికి "వేతన దినాన్ని" పాటించాలని బోర్డు నిర్ణయించింది.

కాంగ్రెస్‌పార్టీలో కొత్త ఎమర్జెన్సీ

బొంబాయి, మే 13

దేశంలో ఎమర్జెన్సీ ముగిసింది. కాని కాంగ్రెస్ పార్టీలో ఎమర్జెన్సీ మొదలయింది. మహారాష్ట్రీ, బొంబాయి పి. సి. సి లు సయం క్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల శిబిరంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ ఈవిషయంచెప్పాడు

ఎమర్జెన్సీవల్ల ప్రజలు, నత్రికలస్వేచ్ఛపై వచ్చిన ఆంక్షలు పోవడం మంచిదే. మళ్లీ అలాంటి స్థితి దేశానికెన్నడూ కాకూడదు

మొత్తంమీద కాంగ్రెసుపార్టి మున్నెన్నడూ లేని పరిస్థితిని ఈ నాడు ఎదుర్కొంటూంది. కాంగ్రెసు తనసొంత ఎమర్జెన్సీలో పడిందని చవాన్ చెప్పాడు.

బొంబాయిలో 40 వేలమంది రేవుకార్మికులచే కోర్కెలదినం

బొంబాయి, మే 13

ఆలిండియా పోర్టు అండ్ డాక్‌వర్కర్స్ ఫెడరేషన్‌కు చెందిన ట్రాన్సుపోర్టు అండ్ డాక్‌వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు నిన్న 40 వేలమంది కార్మికులు "కోర్కెల దినం" పాటించారు. తమ వేతనాలను పునర్వ్యవస్థీకరించ వలసిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.

బొంబాయిఓడరేవులోనున్నఅన్నికార్యకలాపాలు దాదాపు నిలచిపోయాయి. సుమారు 12 గంటల ప్రాంతంలో వివిధ కాలనీకు చెందిన కార్మికులంతా కార్మికులందరినుండి ఓడరేవు అధికార్లు వున్నటువంటి బ్యాలరెడ్ పీర్ వరకు జరిగిన ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి ప్రసంగిస్తూ అత్యయిక పరిస్థితికి ముందు కార్మికులు పొందుతున్న సౌకర్యాలను తిరిగి పొందుటకు సంతృప్తి కరమయిన వేతనాల పునర్వ్యవస్థీకరణకు జాతీయ స్థాయిలో జరిగే ఆందోళనకు ఈ కోర్కెల దినం నాంది అని అధికార్లను హెచ్చరించాడు.

రెండు వేల మంది క్రేన్ డ్రైవర్లు వి. పి. టి. నిబ్బందిపై అత్యయిక పరిస్థితి కాలంలో జరిగిన మితిమీరిన చర్యలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నవారికి తమ యూనియన్ తోడ్పాటు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకుని సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు,

డాక్టర్ కాంతిపటేల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బి పి టి. ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె నిన్న టితో మూడవ రోజుకు చేరుకుంది.

సమ్మెకు తోడ్పాటు ప్రకటిస్తూ జహారీ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ విలాస్ సంజీవికర్ ప్రసంగించారు.

డాక్ లేబర్ బోర్డు కూడా సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించింది.

మూపనార్ వివరణ

(1 వ పేజీ తరువాయి)

మూపనార్ నేడిక్కడ తెలియచేశారు.

పత్రికా విలేకరులతో తన నివాసగృహం వద్ద ఆయన మాట్లాడుతూ మరికొంతమందికి స్థానం కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల కమిటీని విస్తరించడానికి తాను వ్యతిరేకం కాదని ఆయన అన్నారు.

అయితే పార్టీలోని కొంతమంది పెద్ద నాయకులు చేస్తున్న పనులు తనకు అసంతృప్తిని కలిగించాయని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానంద రెడ్డికి నేడు రాజీనామా లేఖను పంపుతున్నానని అన్నాడు. ప్రత్యామ్నాయ ఎర్పాట్లు జరిగేదాకా తన బాధ్యతలను నిర్వహిస్తానని అన్నారు తనరాజీనామావలన పార్టీని దెబ్బతినడం తనకు యిష్టం లేదని చెప్పాడు.

రాష్ట్ర పి. సి. సి. కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు, ఎ ఐ.సి.సి ఎన్నికలకు శ్రీ యం. వి. కృష్ణప్పలతో సహా అనేకమంది కాంగ్రెసు నాయకులు శ్రీ మూపనార్‌ను కలుసుకుని రాజీనామా ఉపసంహరించుకో వలసిందిగా కోరారు.

"నేను మురా నాయకుణ్ణి కాదు. పార్టీలో మురాలను ఏర్పాటు చేయడానికి నేను ఎదుర్కొనలేదు. అయితే పార్టీలో మురా రాజకీయాలను కొంతమంది ప్రోత్సహిస్తున్నారని, దానితో విసిగిపోయానని" ఆయన అన్నారు.

ఎన్నికలలో పోటీ చేయడానికి తనకు స్వంత అభ్యర్థులంటూ ఎవరూ లేరని అన్నారు. రాష్ట్రంలో రెండువందల అసెంబ్లీ సీట్లను కాంగ్రెసు గెలుచుకున్నా ముఖ్యమంత్రిని కావాలన్న కోరిక తనకు లేదని అన్నారు. తాను యాదృచ్ఛికంగా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుణ్ణి అయ్యాను. అధికారాన్ని పట్టుకొని వ్రేలాడాలన్న ఉద్దేశ్యం తనకు లేదని అన్నారు.

కాంగ్రెసు. సిండికేట్‌లు విలీనం అయిన అనంతరం 1976 ఫిబ్రవరిలో శ్రీ మూపనార్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిగా నియమింపబడ్డారు.

నిన్నటి ఘటనలను వివరిస్తూ అభ్యర్థుల ఎంపికకు వ్యవధి చాలా తక్కువగా వున్నప్పటికీ, అయితే నిన్న సాయంత్రం 7.30 గంటలకు ఎ ఐ సి.సి. పరిశీలకుడు శ్రీ ఎం. వి. కృష్ణప్పన్ సమావేశాన్ని వాయిదా వేశారని అన్నారు.

ఎన్నికల ఎత్తుగడలపై తమ అభిప్రాయాలను తెలియ జేయటానికి వచ్చిన పార్టీ నాయకులు విరుత్సాహంతో తిరిగి పోయారని అన్నారు. అభ్యర్థుల ఎంపికను కమిటీ ప్రారంభించితేదని, శేషము అభిప్రాయాలను మాత్రమే వింటున్నదని అన్నారు.

పి. సి. సి ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ వి నెదుమారన్ నాయకత్వాన అనమ్మతి వర్గీయులు ఎన్నికల కమిటీపట్టు పట్ల నిరసన తెలిపారని అన్నారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం నాయకత్వానగల వర్గం ఎన్నికల కమిటీపై ఆధిపత్యం వహిస్తున్నదని ఆరోపించారని చెప్పారు. అందుచేత తమ అభ్యర్థులను నలుగురిని కమిటీలో చేర్చుకోవాలని పట్టు బట్టారని అన్నారు.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అన్నా డి. ఎం. కె., కమ్యూనిస్టు పార్టీలతో కాంగ్రెసుపార్టీ పొత్తు పెట్టుకున్నది.

కేంద్రంలో శ్రీమతి గాంధి నాయకత్వాన్ని, కాంగ్రెస్ విధానాలను ఈ పార్టీలు ఆమోదించినందువల్ల పెత్తు పెట్టుకున్నామని చెప్పుకున్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు సూచించిన కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని అణగిరించడటానికి అన్నా డి. ఎం. కె తిరస్కరించింది.

అంతేకాకుండా అసెంబ్లీ సీట్లలో అధిక స్థానాలు కావ

బంజరు భూములు అన్యాక్రాంతం సమస్యపై సదస్సు

చింతలపూడి మే 13

ఎప్రిల్ 29వ తేదీన స్థానిక పార్టీ కార్యాలయంలో పేదలు పట్టాలు పొందిన బంజరు భూముల అన్యాక్రాంతాలను నిషేధిస్తూ ప్రభుత్వం చేసిన శాసనమీద సదస్సు జరిగింది. సదస్సుకు తాలూకాలోని గ్రామాల నుండి, స్థానికంగాను 150 మంది పేద హరిజన వ్యవసాయ కార్మికులు హాజరయ్యారు. సదస్సుకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మాదాసు శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ కోండ్రు ముత్యారావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులంతా యీ సమస్యపై ఐక్యంగా ఉండి పోరాడాలని 19/7 జనవరి వేళాట్లలో పేదలు పట్టాలు పొందిన బంజరు భూముల అన్యాక్రాంతాలను నిషేధిస్తూ ఆర్డినెన్సును ప్రభుత్వం జారీచేసి ఇటీవల చట్టం చేసిందని అన్యాక్రాంతాల వల్ల భూములను కోల్పోయిన పేదలు తిరిగి తమ భూములు పొందుటకు పై అధికారులకు దరఖాస్తులు పెట్టుకొనుట ద్వారా తిరిగి పొందుచుకోగలమన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు ఉపన్యసిస్తూ వంచిన బంజరు భూముల అభివృద్ధికి, పాగుకు కావలసిన వ్యవసాయ పెట్టుబడులను ప్రభుత్వం సమకూర్చక పోవటం వలన పేదలకు లభించిన భూములు అన్యాక్రాంతాలు కావడ్డాయని అక్రమ బదిలీలను నిషేధించవలసినదిగా కమ్యూనిస్టుపార్టీ, పేదలు, వ్యవసాయ కార్మికులు చేసిన ఆందోళన ఫలితంగానే యీ రోజు చట్టం రూపంలో వచ్చిందని అన్నారు. ఇంకా జిల్లా రైతు సంఘం నాయకులు శ్రీ కారుమూడి సత్య నారాయణరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కంతన కాశీవిశ్వనాథ రావులుకూడా మాట్లాడారు. (వి. వి.)

సమ్మెకు సన్నాహంగా మున్సిపల్ కార్మికుల సమావేశం

విజయవాడ మే 13

విజయవాడ పట్టణ మున్సిపల్ కార్మికుల సమావేశం ఈనెల 9వ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ టి. వి. రత్నం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర సంఘ నిర్ణయాలు, సమ్మె చేయుటకు చేయవలసిన ఏర్పాటు గురించి, సూర్యారావు, మునియ్య యింకా పలువురు కార్మికులు మాట్లాడారు. పట్టణ కార్మిక నాయకులు గోపవరం సర్పంచ్ శ్రీ వడ్డి వెంకటరావు కార్మికులు ఐక్యతతో తమ కోర్కెలు సాధించుకొనుటకు చేయ వలసిన కృషికి తోడ్పాటు వుంటుందని తెలియచేశారు. అనంతరం ఈరోజు గింపుతో కార్మికులందరువెళ్ళి సమ్మె నోటీసు మున్సిపల్ కమిషనర్ శ్రీ డి. వెంకటే [illegible] సమ్మె గోదావరిజిల్లా కొవ్వూరు మున్సిపల్ కార్మికులు వూరేగింపుగా వెళ్ళి మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందచేశారు. (వి. వి)

వికాసం ఆధ్వర్యాన విశ్వకవి జయంతి

బరంపురం మే 13

రవీంద్ర జయంతి సందర్భంగా ఈనెల 7వ బరంపురంలో 'సాహితీ సంస్థ 'వికాసం' రవీంద్ర సాహిత్యంగురించి వివిధ అంశాలను గురించిన సాహితీ కృతిని సమర్పించింది. రవీంద్రుని ఆధ్యాత్మికతత్వం గురించి కుమారి మారెళ్ళ పద్మజత "గీతాంజలి ప్రాశస్త్యం" గురించి శ్రీ జాతి రాజు, 'గోరా' నవల గురించి కుమారి దెవులపల్లి విజయలక్ష్మి, 'రవీంద్ర కథల్లో ప్రేమతత్వం' గురించి శ్రీ రమేష్‌రాజు, రవీంద్రుని బాల సాహిత్యం గురించి కుమారి హ్యాతి, రవీంద్రుని కథల్లోని పాత్రచిత్రణ గురించి శ్రీమతి రమాదేవి ప్రసంగవ్యాసాలు చదివారు. కార్యదర్శి శ్రీ స్వామి వ్యాసాలు అనుసంధానిస్తూ వ్యాఖ్యానం వివరించేరు. డా॥ పుప్పాల లక్ష్మణరావు రవీంద్రుని రాజకీయాభిప్రాయాల గురించి మాట్లాడారు. స్థానిక సిటీ హైస్కూల్లో తన మహాసభకు రెండు గంటలసేపు జరిగింది. కుమారి ఉమాదేవి ఆహూతులకు స్వాగతం చెప్పగా కార్యక్రమాన్ని శ్రీ అదినారాయణ నిర్వహించారు.

ఖమ్మం జిల్లా అసిస్టెంట్ సర్జన్ల జనరల్‌బాడీ

ఖమ్మం మే 13

ఖమ్మంజిల్లా అసిస్టెంట్ సర్జన్ల జనరల్ బాడీ సమావేశం ఈనెల 5న జరిగింది.

1977 78 సంవత్సరానికి అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ ఎ. వి. రంగారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జె ఆర్. ప్రసాద్, కార్యదర్శిగా శ్రీ జి రాధాకృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ వి. వి రామకృష్ణ కోశాధికారిగా శ్రీ బి. విశ్వనాథరావును జనరల్‌బాడీ ఎన్నుకుంది.

బొల్లవరంలో పశువుల ఆస్పత్రికి శంకుస్థాపన

పత్తెనవల్లి మే 13

పత్తెనవల్లి తాలూకా బొల్లవరం మే 5న శ్రీ సంగవరపు శ్రీ రామచంద్రమూర్తి పశువుల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. డాక్టరు కె. వి. ఎస్. ఆర్. కర్మ హాస్పటల్ యొక్క ఆవశ్యకతను వివరించారు. శ్రీ కల్లం శ్రీ రామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దివికోలు కృష్ణయ్య తదితర పెద్దల సహకారంతో గ్రామస్థులు ఈ హాస్పటల్ నిర్మాణం చేసుకొంటున్నారు. (వి.వి)

బొగ్గు పరిశ్రమను సంయుక్త రంగానికి మార్చకూడదు

ఇంధనం శాఖ మంత్రికి ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వాత్సవ లేఖ

న్యూఢిల్లీ మే 13

ప్రభుత్వరంగ సంస్థ కోరి ఇండియా లిమిటెడ్‌ను సంయుక్త రంగ పరిశ్రమగా మార్చి ప్రతిపాదన లేదని ప్రభుత్వం హామీ యివ్వాలని ఎ ఐ టి. యు సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె జి శ్రీ వాత్సవా కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ పి. శామచంద్రన్‌కు వ్రాసిన ఒక లేఖలో కోరారు.

గత రెండు రోజుల్లో వ తిక్కల్లో వచ్చిన వార్తలను బట్టిచూస్తే కోల్ ఇండియా ప్రయివేట్ రంగంమండివిధులను కోరవచ్చునని తెలుస్తున్నదని, ఇది బొగ్గు పరిశ్రమ జాతీయకరణరద్దుకు ప్రారంభం కాగలదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ వార్తలను ప్రభుత్వం విమర్శించడం జరగలేదని, కనుక అది వాస్తవమేనని అందోళన పడవలసిన అవసరం వుందని అన్నారు.

అదే గనుక వాస్తవమైతే ప్రయివేటు, ప్రభుత్వరంగ సంస్థలు ఇకపై పడివున్నదు. 100 కోట్లను ఎగుమతి చేయాల్సివుంటుందని, కార్మికులపై ఈ భారం ఎంతమాత్రం పడబోయేదానని ఆయన అన్నారు.

బొగ్గు పరిశ్రమ ప్రయివేటు రంగంలో వున్నప్పుడు కార్మికులు ఆ అనుభవాలు బాగా తెలుసునని, వారు జాతీయకరణ రద్దుకు ఎంత మాత్రం అంగీకరించబోరని ఆయన అన్నారు.

ఈ ప్రతిపాదనను ఎప్పుడు బొగ్గు పరిశ్రమకు సంబంధించిన ద్వైపాక్షిక కమిటీ ముందుకు తేవడం జరగలేదని, ట్రేడ్ యూనియన్‌లతో సంప్రదించడంకూడా జరగలేదని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

జాతీయం చేయబడిన బొగ్గు పరిశ్రమలో ప్రయివేటురంగ విధులు, ప్రవేటు రంగం ప్రమేయంలేదని ప్రభుత్వం తెలియ పరిస్తే ఎంతో సంతోషపడతానని ఆ లేఖలో తెలియచేశారు.

మంగళగిరిలో సంతాప సమావేశం

చేనేత కాంగ్రెస్ అధ్యక్షుని మృతికి

మంగళగిరి, మే 13

మంగళగిరి పట్టణ చేనేత కాంగ్రెస్ కమిటీ సమావేశం ఉపాధ్యక్షుడు శ్రీ చేబోలు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ నెల 7న జరిగింది. కార్యదర్శి శ్రీ శిరిగిసు కోటేశ్వరరావు సమావేశంలో ఇటీవల మోటారు వ్యాను ప్రమాదంలో మరణించిన మంగళగిరి పట్టణ చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెండెం నాగేశ్వరరావు అకాల మృతికి సంతాపం తెలియచేస్తూ ప్రవేశపెట్టినతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తీర్మానంలో శ్రీ నాగేశ్వరరావు చేనేత ప్రజలకు చేసిన సేవలు కొనియాడుతూ తీర్మానించారు.

పట్టణ చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెండెం నాగేశ్వరరావు, గత నెల చివరి వారంలో మంగళగిరి నుంచి పెదపడ్లపూడి సైకిల్‌మీద వెళుతుండగా తెనాలి నుండి విజయవాడ వెళ్ళుతున్న పోలీసు వ్యాను గుద్దినందువలన ప్రమాదకర గాయాలతో గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేర్చగా ఈ నెల 3వ తేదీన మరణించారు.

సాంఘిక సంక్షేమశాఖ ఉద్యోగుల సమావేశం

ఒంగోలు, మే 13

ప్రకాశం జిల్లా ప్రభుత్వ వాల్మీక తరగతి ఉద్యోగుల సంఘ భవనం ఒంగోలులో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో పని చేయు నాలుగవ తరగతి, కంటిజెంటు ఉద్యోగులందరు సర్వసభ్య సమావేశమయి శ్రీ వెంకటరమణ అధ్యక్షతన నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ ఆదె నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా శ్రీమతి ఆర్ ప్రభావతమ్మ, శ్రీ పి. ఎసుదాసు, కార్యదర్శిగా శ్రీ దాదా సంజీవరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ గడ్డం జియ్యర్‌దాసు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ తక్కా ఆక్షిశ్వరసంహం, కోశాధికారిగా శ్రీ ఆర్. ఇస్రాయేలు ఎన్నికయ్యారు.

మరియు తాలూకాకొక కమిటీ మెంబరు చొప్పున 9 తాలూకాలకు 9 మంది కమిటీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

అనంతరం జిల్లా సంఘ ఆఫీసు కార్యదర్శి సహచర్ చిన సుబ్బారాయుడు, జిల్లా సంఘ ప్రెజిడెంట్ శ్రీమతి రత్నమ్మ సంఘమును గూర్చి, వత్యాది కష్టములనష్టములనుగూర్చి ఉపన్యసించియున్నారు.

ఫిజికల్ సైన్స్ బ్లాకు భవనాల ప్రారంభోత్సవం

తణుకు మే 13

మేమూరు నాలుగు లక్షల వ్యయంతో నిర్మించిన స్థానిక ప్రభుత్వ కళాశాల మూతన ఫిజికల్ సైన్సు బ్లాకును ఇటీవల ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. యస్ శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సభకు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ యం. ఎ. నారాయణరావు అధ్యక్షత వహిస్తూ, పడిపోతున్న విద్యా ప్రమాణాలను, లెక్చరేరీలు అన్ని హంగులతో కూడిన భవనాలు విద్యార్థులలో విద్యాభిలాషను పెంపొందింపగలవన్నారు.

శ్రీ సి. యస్. శాస్త్రి విద్యాశాఖ విధులలో యెక్కువమొత్తం సిబ్బంది జీతభత్యాల క్రిందే యెక్కువ శాతం ఖర్చవుతున్న దృష్ట్యా భవనాలకు యెక్కువ శ్రేమాయించలేక పోతున్నామన్నారు. విస్తృతంగా అమ్మదినం పెరిగిపోతున్న విద్యార్థుల విద్యార్థుల సముపార్జించుకునేటట్లు అధ్యాపకులు కృషి చేయాలన్నారు.

తొలుత కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ జి. సత్యనారాయణ స్వాగత మివ్వగా చివర్లో శ్రీశేషారావు వందన సమర్పణ చేశారు.

టాగూర్ సంస్మరణ సమావేశం

కుప్పాలోడ్, ఒరిస్సా మే 13

"కవిత" అనే సాహితీ సాంస్కృతిక సంస్థ విశ్వకవి రవీంద్రుడి జన్మదినోత్సవ సందర్భంగా ఈ నెల 8న ఆదివారంనాడు టాగూర్ సంస్మరణ సమావేశం నిర్వహించింది టాగూర్ జీవితం, రచనల గూర్చి శ్రీ కె. హనుమంతరావు వివరిస్తూ దేశ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజా హృదయాన్ని తన హృదయంగా చేసుకొని మహాకవి వృష్టించిన సారస్వతాన్ని ప్రస్తుతించారు సమావేశంలో "రవీంద్రుడి జాతీయకలు నాలుగు మాటలు" అనే పరిశీలనా వ్యాసాన్ని శ్రీ విజయచంద్ర చదివివిస్తే రవీంద్రుడు రాసిన "పోస్టు మాస్టరు" కథల సంపుటిపై శ్రీ సుధాకర్ పరీక్షించారు అంతకుముందు ప్రారంభంలో రవీంద్రుడి జీవితం గురించి శ్రీ పి. రమణరావు ఒక సేకరణ వ్యాసాన్ని సమర్పించారు రెండు గంటలపాటు సాగిన సమావేశం అత్యంత ఆహ్లాదకరంగా జరిగింది.

సున్నపుబట్టీలవలన ప్రమాదాలు

పత్తెనవల్లి, మే 9

పత్తెనవల్లి 1వ వార్డులో నున్నపు బట్టీ అక్రమంగా నడుపుకొని దాదాపు 200 కుటుంబాలు విషవాయువులు వెదజల్లుతున్నాయి. స్థలము వుండి కూడా ఇండ్లు వేసుకొనుటకు పొగ ప్రమాదానికి జడుసున్నారు. ఈ బట్టీలు రెండు పర్యాయాలు కూలి నిప్పులేమీ వలన ప్రక్కనేవున్న పూండ్లవాడ్డు భయపడుతున్నారు. ఈ పొగ చుట్టూ వ్యాపించుట వలన అనేక మంది అనారోగ్యానికి గురవుచున్నారు. అనేక వ్యాయములు అధికారులకు పిటీషన్లు పంపుకొన్నప్పటికీ విచారించినవారు లేరు కావున వెంటనే ప్రభుత్వం ఆ బట్టీలు తీసివేయించి, అతడు నివశించు ప్రజల ఆరోగ్యమును కాపాడవలసినదిగా ప్రజలు కోరుచున్నారు. (వి. వి.)

వీడ్కోలు సభ

విజయనగరం, మే 13

లోకలేపందు అడిషనల్ డిస్ట్రిక్టు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి. యల్. నరసింహారావు విజయనగరం నుండి కాకినాడ బదిలీ అయిన సందర్భంలో ఈనెల 6న మున్సిపల్ ఉద్యోగుల బృందం ఇచ్చిన వీడ్కోలు సభకు మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. పెదరావు అధ్యక్షత వహించారు.

శ్రీ నరసింహారావు స్థానంలో నియమితులైన శ్రీ దేవర్ రాజ్, శ్రీనరసింహారావులు, వారికిజరిగిన గౌరవానికి తమకృతజ్ఞతతో సమాధానం చెప్పారు

మున్సిపల్ హెల్త్ ఆఫీసరు శ్రీడా॥ జి. రంగారావు వందన సమర్పణతో సభ ముగిసినది. (వి. వి.)

గని కార్మికురాలు మృతి

ఇల్లెందు, మే 13

ఇక్కడి ఓపెన్‌పిట్ గనిలో పని కార్మికురాలు ఇరువై నరసమ్మ విన్న ఉదయం 9 గంటల సమయంలో పనిచేస్తుండగా మరణించింది

మృతి చెందడానికిగల కారణాలేమిటో తెలియాలేదు. ఆమెకు ముగ్గురు పిల్లలున్నారు

ఉదయం 11 గంటలకు యాజమాన్యం మృతదేహాన్ని పోలీసులకు అప్పగించిన అనంతరం పోస్టుమార్టంకు పంపారు.

మరణించిన ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాల్సిందిగా సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రాంత కార్యదర్శి డిమాండ్ చేశారు.

ఆమె కుటుంబానికి సంతాపం తెలిపారు.

కనీస దిగుబడి జొన్న కార్యక్రమం

శ్రీ టి. యస్. ప్రాపు చివరణ

ఖమ్మం, మే 13

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ప్రాయోగిక ప్రాతిపదికపై రాష్ట్రంలో జొన్నకు సంబంధించి కనీస దిగుబడినిచ్చే కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని వ్యవసాయ డైరెక్టర్ శ్రీ టి. యస్. రావు యిక్కడ పత్రికలవారికి తెలిపారు.

ఇందుకుగాను, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో రెండేసి బ్లాకులు, చొప్పున, హైదరాబాద్, వరంగల్ జిల్లాల్లో ఒక్కొక్కబ్లాకు, చొప్పున, ఆదిలాబాద్, ఖమ్మంజిల్లాల్లో 3 బ్లాకులు చొప్పున ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మధిర, ఎల్లెందు బ్లాకులను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ పథకం క్రింద ప్రతి బ్లాకులో 400 హెక్టార్లలో జొన్న వేస్తారు. గరిష్ట స్థాయిలో ఉత్పత్తిని సాధించే వుద్దేశంతో ఈ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

కర్నూలు మహిళా కళాశాలకు దరఖాస్తులు

కర్నూలు, మే 13

కర్నూలు ప్రభుత్వ మహిళా కళాశాలా 1977-78 సంవత్సరానికి బి.ఎ.,బి. కాం డిగ్రీ కోర్సులలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఇంటర్‌మీడియట్ పరీక్ష ఫలితాలు ప్రకటించినతర్వాత 15 రోజులలోగా కళాశాలకు చేరాలని ఆయన తెలిపారు.

దరఖాస్తు ఫారాలు ప్రిన్సిపాల్‌కు ఒక రూపాయి చలానాద్వారా పంపి తెప్పించుకోవాలి.

అరవై 658 క్రిందటలానా చెల్లించాలి.

సొసైటీ దుర్వినియోగం చేసిన వ్యక్తికి శిక్ష

నర్సాపురం, మే 10

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా పంగిడి గుంటపాలెం పరపతి సంఘం సొమ్ము రు. 3000/- లు దుర్వినియోగంచేసినందుకు సొసైటీ ప్రెసిడెంటు శ్రీ గుర్రపు నాగేశ్వరరావుకి రు 500/- జరిమానా ఒకరోజు పైదు శిక్షవిధిస్తూ మే 9వ తేదీన నర్సాపురం మున్సిఫ్ మేజిస్ట్రేటు తీర్పు యిచ్చారు. జుల్మానా చెల్లించకపోతే 9 నెలలు పైదు అనుభవించాలని తీర్పులో వివరించారు.

దుర్వినియోగం చేయబడిన సొమ్ము పూర్తిగా సొసైటికి చెల్లించినప్పటికి 248/2, సి ఆర్ సి.పి. క్రింద పై తీర్పు ఇవ్వబడింది. తాలూకా కో ఆపరేటివ్ ఆఫీసరు శ్రీ ఆర్. జయమంగరం ఈ కేసు దాఖలు చేశారు. ప్రభుత్వం తరపున ఎ.పి పి రూజువేశారు. ముద్దాయి తరపున కొమరి సూర్యనారాయణ వాదించారు. (వి.వి.)

సెక్రటేరియట్ ప్రాంతంలో నిషేధాజ్ఞలు జారీ

హైదరాబాద్, మే 13

హైదరాబాద్ సెక్రటేరియట్ రోడ్డులో సెక్రటేరియట్ భవనాలకు 200 గజాల దూరంలోపుగా ఎటువంటి శిబిరాలు వెయ్యడాన్ని, గుంపులుగా చేరడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ మే 11 తేదీన ఉత్తరువు జారీచేశారు. ప్రశాంతతను నెలకొల్పేందుకు ప్రజా రక్షణకు, సెక్రటేరియట్‌లోని అధికార్లను కలుసుకునేందుకు వెళ్లేవారికి ఆటంకంలేకుండా వుండేందుకుగాను ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఈ ఉత్తర్వు మే 12 వ తేదీ ఉదయం 6 గంటల నుండి 19 వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది.

ప్రదర్శనల నిషేధం

హైదరాబాద్, నికింద్రాబాద్ పోలీసు పరిధులలోపుగానూ లేక ఉస్మానియా విశ్వవిద్యాలయం బాంగర్ పోలీసుస్టేషన్ పరిధిలోపుగా ఐదుగురు అపైన మించి ఎవరూ గ్రూపులుగా చేరకూడదని, ప్రదర్శనలు జరుపరాదని పోలీసు కమిషనర్ ఉత్తర్వు జారీచేశారు.

ఈ ఉత్తర్వు ఈ నెల 12 వ తేదీ ఉదయం 6 గంటల నుండి 19వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. (వి. వి)

జూనియర్ ప్రపంచ కప్ హాకీ పోటీలు

కౌలాలంపూర్, మే 12

ఇక్కడ జరుగుతున్న అసియన్ ఓపెన్ యూనిక్ జూనియర్ ప్రపంచకప్ హాకీ పోటీలలో భారత జట్టు నేడు 5 0 గోలుతో సెలాంగర్ క్లబ్ ఎలెవెన్ జట్టును ఓడించింది.

జయప్రకాశ్ నారాయణ కుటుంబీకులకు బిర్లా కంపెనీలలో ఉద్యోగాలు

కలకత్తా మే 12

ఆనందబజార్ గ్రూపు పత్రికలకు చెందిన "సన్ డే" సచిత్ర వారపత్రిక ఏప్రిల్ 24 వ తేదీ సంచికలో శ్రీ జయప్రకాశ్ నారాయణ గురించి విస్తృత సమాచారం ప్రకటించింది

అందులో ఆయన కుటుంబ పుట్టుపూర్వోత్తరాల గురించి తెలిపిన సమాచారంలో లాలా అనే శక్తి కరమైన విషయం. జయప్రకాశ్ నారాయణ కుటుంబీకులకు బిర్లా కంపెనీలలో ఉద్యోగాల విషయం ఒకటి.

శ్రీ జయప్రకాశ్ నారాయణ జ్యేష్ఠ సోదరి ముగ్గురు కుమారులలో ఇద్దరు బిర్లా కంపెనీలలో ఉద్యోగులు జయప్రకాశ్ నారాయణ యిద్దరు దామోదరులలో ఒకరుబిర్లాకు చెందిన యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు ఆఫీసరుగా పనిచేసి పెంషను తీసుకున్నారు. రెండవ దామోదరి శ్రీ శివానాథ్ ప్రసాద్ కలకత్తాలోని బిర్లా కంపెనీలో ఉద్యోగి.

కాంగ్రెస్ యం.ఎల్.ఎ. ల రాజీనామా దురదృష్టకరం

— బిపిన్‌పాల్ దాస్

గౌహతి, మే 12

ప్రస్తుతం కాంగ్రెసుపార్టీ సంక్షోభాన్నెదుర్కొంటున్న సమయంలో పలువురు కాంగ్రెస్ శాసన సభ్యులు పార్టీకి రాజీనామా చేయడం "అత్యంత దురదృష్టకరమని" రాష్ట్రసభలో కాంగ్రెసు పార్టీ లీడర్ శ్రీ బిపిన్‌పాల్ దాస్ నేడు పేర్కొన్నారు.

ఆయన యిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, స్థానిక సమస్యలపై తమకున్న విరసనవల్ల వారు రాజీనామా చేశారని, ప్రతంత్ర క్యాక్రమంద్వారా ఆంతరంగికంగానే వాటిని పరిష్కరించుకోవడానికి వీలుందని తెలిపారు.

కాంగ్రెసు యం. యల్ ఏ ల రాజీనామాల వల్ల ఏర్పడిన పరిస్థితిని అక్కడికక్కడే అంచనా వేయడానికిగాను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ దాస్‌ను యిక్కడికి పంపారు.

పార్టీకి రాజీనామా చేసిన కొంతమంది కాంగ్రెస్ యం ఎల్.ఎ లను ముఖ్యమంత్రి శ్రీ యన్.ఎ .సిన్హాను, ఎ పి సి సి,అధ్యక్షుని, కాంగ్రెస్ శాసనసభ్యులను, ప్రముఖ కాంగ్రెస్ నాయకులను తాము కలుసుకుని రాజీనామాలవల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి తర్చించినవి శ్రీ దాస్ పేర్కొన్నారు.

ఏప్రిల్ 25 నుండి అస్సాంలో మొత్తం 16 మంది కాంగ్రెస్ ఎం.యల్.ఎ లు రాజీనామా చేశారు. పరిశంగా 114 మంది సభ్యులుగల శాసనసభలో పాలక కాంగ్రెస్ బలం 77 కు పడిపోయింది ఇండిపెండెంట్లతోనూ ప్రతిపక్షబలం 32 కు పెరిగింది.

5 స్థానాలు ఖాళీగా వున్నాయి.

సాహితీనికుంజం వార్షికోత్సవం

నర్సాపురం మే 12

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో "సాహితీ నికుంజం" సప్తమవార్షికోత్సవం ఇటీవల జరిగింది. సభకు శ్రీ అంబాల వెంకట్రాయుడు అధ్యక్షత వహించారు.

"కవిసార్వభౌమ"బిరుదాంకిత వెంకటసుబ్బయ్య ప్రథమ వర్ధంతి, "కళాకంఠీరవ" మానేపల్లి కుమారస్వామి పద కొండవ వర్ధంతి సందర్భమున స్మృత్యంజలులు ఘటించడం జరిగింది.

దెబ్బదేంద్లుదాటిన శ్రీయుతులు భాస్కర్ల రామచంద్రరావు (చిత్రలేఖకులు) ఉందుర్తి రుక్మిణి (కవి) తిరారి ఎచేంద్ర ప్రసాద్ (సంగీతం) పింగళ్ల ఆనందరాజు (మిషన్ హైస్కూలు హెడ్మాస్టర్) లను దుశ్శాలువలతో సన్మానించారు.

శ్రీయుతులు ఉండవల్లి వీరభద్రస్వామి, మానేపల్లి భారతాలింగం, బూసాచిన వీరయ్య ప్రభృతులు ప్రసంగించారు.

"సాహిత్యం - నాటక రంగం" అనే అంశంపై శ్రీ భారా రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు. [వి. వి]

ఆరు గ్రామాల్లో పూర్తిపన్నులవసూళ్లు

నూగూరు, మే 12

ఖమ్మంజిల్లా నూగూరుతాలూకా వెంకటాపురం పి మిత్రి లో వి చర్ల, ఎడిశర్ల పల్లి, చింతూరు, వాజేడునాగారము, ముగడూరు, పర్లగూడెం, చెరుకూరు, క్రిష్టాపురం సత్యనారాయణపురం గ్రామ పంచాయితీ 1976-77 సంవత్సరములకు పూర్తిగా గ్రామ పంచాయితీ పన్నులను వసూలు చేసినట్లుగా సమితి పంచాయితీ విస్తరణాధికారి తెలియజేసినారు.

UPSC — Advt No. 20

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. Three Technical Offers, National Atlas Orgn, Deptt of Sc & Tech. *(Posts temp, likely to continue indef) (1 post resvd for ST).* Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age. Not exceeding 40 yrs. EQ: Master's deg in Geography or Geology or allied subject or eqv. *Or* Bachelor's deg with Geography or Geology as a subject or eqv & 2 yrs exp of tech work in orgn connected with drawing & printing of maps & atlases.
2. One SSO-II, Solidstate Physics Lab, Delhi, Def Min. *(Post temp, likely to continue indef).* Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: (i) 2nd Cl Master's deg in Physics with specialisation in Electronics or 2nd Cl B.E. Electronics/Telecom or eqv. (ii) About 2 yrs exp in the Microwave Tech.
3. One Sr Design Engr, Air HQrs, Def Min. *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1500-60-1800-100-2000. Age: Not exceeding 45 yrs EQ: (i) Doctorate in Aeronautical Engg in the field of Aerodynamics or Aircraft Structure or eqv. (ii) About 12 yrs exp in design/dev of aircraft (incl about 3 yrs exp in aircraft industry in production). (iii) Shd possess tech ability to exercise sound engg judgement in initiating & perfecting aircraft designs. (iv) Shd possess good knowledge of aircraft material, processes, design requirements, standards & design office procedures.
4. Two Nautical Surveyors, DG, Shipping, Bombay, Shipping & Transport Min. *(Posts temp, likely to continue indef) (1 post resvd for SC, failing unresvd).* Pay: Rs 1200-50-1500-60-1800. Age: Not exceeding 35 yrs as on 12.9 1977. Not relaxable for Govt servants. EQ: (i) Certificate of Competency (Master Foreign Going). (ii) Service at sea as Deck Offcr for 5 yrs of which 1 yr must have been served in the capacity of Chief Offcr of a foreign going ship. [*Note:* Candidates will also be required to pass Min of Transport sight test examination]. (Closing date for receipt of applications for these posts is 12.9.1977).
5. One Jr Aircraft Maintenance Engr, Dte of Agricultural Aviation, Agri & Irrig Min. *(Post temp, likely to continue indef & resvd for SC).* Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 40 yrs. EQ: (i) Matric or eqv. (ii) Aircraft Maintenance Engr's Licences in categories 'A', 'C' & 'X' with endorsement pref on aircraft types operated by the Deptt of Agri or Fitter I of I A.F provided the candidate qualifies for Aircraft Maintenance Engr's Licences in Categories 'A' & 'C' within 18 months of apptt.
6. Three Sr Geophysicists, Central Ground Water Board, Agri & Irrig Min. *(Posts temp, likely to continue indef) (1 post resvd for SC).* Pay: Rs. 1100-50-1600. Age. Not exceeding 45 yrs. EQ: (i) Master's deg in Physics or Radio Physics & Electronics or Geophysics or Applied Geophysics or Geology or Applied Geology or eqv. (The candidates holding Master's deg in Geology or Applied Geology shd have passed B.Sc. deg exam with Physics as one of the subject). (ii) 5 yrs field exp in actual conducting & interpretation of Geophysical Survey work connected with ground water. *Or* 5 yrs res and/or scientific exp in electronics for geophysical instruments & repairs of scientific instruments.
7. One Manager (Press), Dte of Statistics & Intelligence (Central Excise & Customs), Deptt of Revenue & Banking *(Post pmt, apptt initially on temp basis).* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) Dip in Printing & Allied Trades or eqv. (ii) 5 yrs exp in Photo Lithography incl 2 yrs in supervisory capacity in a Govt Printing Press or a well established commrcl printing orgn.
8. One Dir, Regional Instt of English, Chandigarh, Chandigarh Admn. *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1200-1900. Age: Not exceeding 45 yrs. EQ: (i) 2nd Cl Master's Deg in English or Linguistics. (ii) Deg/Dip in Teaching of English from the Central Instt of English, Hyderabad or as a foreign/2nd language from a foreign Univ or eqv.
9. One Associate Professor of Cardiology, J.I.P.M.E.R., Pondicherry, Health & F.W. Min. *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1100-50-1500-EB-60-1800 plus special pay of Rs. 200 p m. & NPA at the following rates: 1 to 3 stages Rs. 300, 4 to 6 stages Rs. 350, 7 to 9 stages Rs. 400, 10 to 12 stages Rs. 450, 13 to 14 stages Rs. 500 p m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad deg qual in Cardiology e g. DM (Cardiology), MD/MRCP in Medicine with 2 yrs special trg in a Deptt of Cardiology. (iii) 5 yrs exp as Reader/Asstt Professor in Cardiology in a medical college/teaching instn after the requisite post-grad deg qual.
10. Two Technical Offcrs, Dte of Production & Inspection (Naval), New Delhi, Def Min. *(Posts temp, likely to continue indef) (1 post each resvd for SC & ST, failing unresvd).* Pay: Rs 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. EQ: *For post 1:* Deg in Mech Engg or eqv with 2 yrs exp in Compressors in an orgn of repute of public/private undertaking. *For post 2:* Deg in Mech Engg or eqv with 2 yrs exp in pumps in an orgn of repute of public/private undertaking.
11. One Asstt Dir (High Yielding Varieties Programme),

కాంగ్రెసు శిక్షణా శిబిరంలో గందరగోళం

కాకస్‌పై మాజీ మంత్రి శ్రీ ఖాడిల్కార్ విమర్శ

బొంబాయి 12

కుట్రముఠా (కాకస్) నుండి వేరు పడకపోతే కాంగ్రెసు ప్రతిష్ఠ అస్సలే మాదిరిగానే దెబ్బతింటుందని కేంద్రమాజీ మంత్రి శ్రీఆర్. కె. ఖాడిల్కార్ ఇక్కడ ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల శిబిరంలో వేరు హెచ్చరించిన సందర్భంగా తీవ్ర గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

మహారాష్ట్ర కాంగ్రెసు పార్టీలోకూడా వున్న విభేదాలు శ్రీ ఖాడిల్కార్ వ్యాఖ్యలతో మరోసారి బయటపడ్డాయి. కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీబ్రహ్మానందరెడ్డిని ఎన్నుకోవడాన్ని ఆయన విమర్శించారు. దీని వల్ల పార్టి ప్రతిష్ఠ దెబ్బతింటుందని కుట్రముఠా నుండి పార్టీ వేరు పడాలని శ్రీ ఖాడిల్కార్ కోరారు.

మహారాష్ట్ర బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఓటమిని చర్చించేందుకు యీ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి.

శ్రీ ఖాడిల్కార్ విమర్శలకు కొంత మంది సభ్యులు అభ్యంతరం చెబుతూ ఆయన్ను సమర్థించడంకుండా అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

నూతన కాంగ్రెసు అధ్యక్షునిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయవద్దని శిబిర అధ్యక్షులు ఆదేశించినప్పటికీ, కొంతమంది అడ్డు తగిలేందుకు ప్రయత్నించినప్పటికి శ్రీ ఖాడిల్కార్ తమ ప్రసంగాన్ని కొనసాగించారు. ఇప్పటికే దెబ్బతిన్న పార్టీ ప్రతిష్ఠను శ్రీ రెడ్డి ఎన్నిక ఇనుమడింప చేస్తుందా అని శ్రీ ఖాడిల్కార్ ప్రశ్నించారు.

రాజీ విధానాలను వదిలిపెట్టి స్పష్టమైన విధానాలను చేపట్టవలసిందిగా శ్రీ వై. బి. చవాన్‌కు శ్రీ ఖాడిల్కార్ విజ్ఞప్తి చేశారు.

ఉదయం శ్రీ చవాన్‌యే స్వయంగా శిబిరాన్ని ప్రారంభిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని చూసి నిరుత్సాహ పడవద్దనికోరారు. ప్రస్తుత కీలకసమయంలో పార్టీ నిర్మించకపోతే దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం మేర్పడుతుందని హెచ్చరించారు.

బొంబాయి పి. సి. సి. అధ్యక్షునిపై విమర్శలు

ఇదిలా వుండగా బొంబాయి పి. సి. సి అధ్యక్షులు డాక్టర్ యం. ఆర్. వ్యాస్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బొంబాయి పి. సి. సి. ఆఫీసు బేరర్లు ఒక ప్రకటన చేశారు.

శ్రీ వ్యాస్ గతంలో చేసిన ప్రకటన నిరాధారమైన ఆరోపణలతో కూడుకున్నదని ఆఫీస్‌బేరర్లు అన్నారు. తోటి సహచరులపై శ్రీ వ్యాస్ చేసిన వ్యాఖ్యలు విభ్రాంతిని కలిగించాయని ఆఫీస్‌బేరర్లు అన్నారు.

ఒకే వ్యక్తిపై కాంగ్రెసుపార్టీ ఆధారపడే దౌర్భాగ్యానికి స్వస్తి

నలుగురు సీనియర్ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

ఒకే వ్యక్తిపై ఆధారపడే దుస్థితి నివారణకు స్వస్తిచెప్పి, గట్టి పునాదులపై నిలబడే విధంగా పార్టీని పునః నిర్మించవలసిందిగా నలుగురు సీనియర్ కాంగ్రెసు నాయకులు పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంట్ సభ్యులు శ్రీ కె. సి. పంత్, కృష్ణన్, సమాచార మాజీ డిప్యూటీమంత్రి శ్రీ దర్శన్ వీరసిన్హా, ఎ. ఐ. సి. సి. సభ్యులు శ్రీ హరి కిశోర్ సింగ్, పార్లమెంట్ సభ్యులు శ్రీ వాయలార్ రవి యీ ప్రకటన చేశారు

శ్రీమతి ఇందిరాగాంధి చుట్టు వ్యక్తి పూజను నిర్మించిన నేరాన్ని మనమందరం అంగీకరించి, బాధ్యతను స్వీకరించాలి. ఇటువంటి వ్యక్తి పూజఅన్ని స్థాయిలలో మొత్తం కాంగ్రెసు నాయకత్వం యొక్క ప్రాణం తక్కువ చేసింది. ఫలితంగా నాయకుడు "కళ్ళెంలేని గుర్రం" తయి పోయాడు.

భారత జాతీయ కాంగ్రెసు నిర్వహించవలసిన చారిత్ర, కర్తవ్యం వున్నదని మేము విశ్వసిస్తున్నాం. ప్రజాస్వామ్యం. సెక్యులరిజం, సోషలిజం, అలిన విదానంపై ఆధారపడిన కాంగ్రెసు సైద్ధాంతిక పునాది ఒక్కటి మాత్రమే భారతీయ వర్తమాన పరిస్థితుల పూర్వరంగంలో మార్పుకు, పురోగతికి సుస్థిరమైన పునాదిని కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నాం. జనతా పార్టీ ప్రయోగం వైఫల్యంలో విండి వున్నది రామన్న కాలంలో కావలసినకార్యక్రమంపై ఆధారపడిన ప్రాధాన్యతను కల్పించలేదు.

మార్చిఎన్నికలలో ప్రజలతీర్పున్నస్పష్టంగా వుంది. ఇది ఏకక్కకాంగ్రెసు అభ్యర్థికి లేక కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పుకాదు. శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని, తనను చుట్టుముట్టేందుకు ఆమె అనుమతించిన మురాను తిరస్కరించటం జరిగిందనే విషయం సుస్పష్టం

అత్యవసర పరిస్థితి రోజులలో జరిగిన అత్యాచారాలు ఉత్పాదక రాష్ట్రాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని కలుగచేయనటం నిర్వివాదాంశం. కాంగ్రెసు పైనా, దేశం పైనా ఉద్దరవత్యత్నించిన వారసత్వ సూత్రాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నామని ఓటర్లు నిర్వివాదంగా తమ తీర్పు చెప్పారు

సిండికేట్ పెత్తందారీ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెసు వాదులు గతంలో తిరుగుబాటు చేశారు. పార్టీ పునరుజ్జీవం పొంది, నూతన నిర్మాణ స్వరూపాన్ని, ఐక్యతను సంతరించుకుంటుందని విశ్వసిస్తున్నాం. ఇటీవల సంవత్సరాల కాలంలో శ్రీమతి ఇందిరాగాంధి యీ ఐక్యతను, నిర్మాణ స్వరూపాన్నే దెబ్బ తీశారు అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ అధ్యక్షుని సూచనకు అరుణ్ మొయిత్రా తిరస్కృతి

సిమిగురి, మే 12

శాసనసభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను ఎంపికచేసే స్టీరింగ్ కమిటీలో మరో నలుగురు సభ్యులను జేర్చుకోవాలన్న పార్టీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచనకు పశ్చిమ బెంగాల్ సి. పి. ఎం అధ్యక్షుడు శ్రీ అరుణ్ మొయిత్రా తిరస్కరించారు.

శ్రీ రెడ్డి సూచనపై తనఅభిప్రాయాన్ని విన్న ఫోన్ ద్వారా ఆయనకు తెలియచేసినట్లు శ్రీ అరుణ్ మొయిత్రా వెల్లడించారు.

స్టీరింగ్ కమిటీలో శ్రీయుతులు ఎ. బి. ఎ. గనీఖాన్ చౌదరి, సుప్రతముఖర్జీ, ఆనందమోహన్ బిశ్వాస్, గోపీంద నస్కర్ అను కూడా చేర్చుకోవాలని శ్రీ బ్రహ్మానంద రెడ్డి సూచించారు.

సరిహద్దు రాష్ట్రాలలో రోడ్ల అభివృద్ధికై బృహత్ పథకం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 12

సరిహద్దు రాష్ట్రాలలో రోడ్ల అభివృద్ధికి చెందిన ఒక బృహత్ పథకాన్ని రూపొందించి, దాని అమలుకు సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థకు నిర్దిష్టమైన పాత్రను అప్పగించే నిమిత్తం ప్రభుత్వం ఒక వర్కింగ్ గ్రూపును నియమించిందని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నేడిక్కడ వెల్లడించారు

సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కొద్ది సంవత్సరాల క్రితం తగినన్ని కొత్త పనులు లేక యిబ్బందికి గురైన ఈ సంస్థ యిప్పుడు సరిహద్దు ప్రాంతాలలో రక్షణశాఖ పనులు చేపట్టి తన కార్యకలాపాలు విస్తరించడంవల్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అండమాన్. నికోబార్ దీవులలో అనేక అదనపు పనులను ప్రస్తుతం ఈ సంస్థకు అప్పగించడం జరిగిందని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రిగా కొనసాగాలని వెంగళరావుకు అధిష్ఠానవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని శ్రీ జలగంవెంగళరావును కాంగ్రెసు అధిష్ఠానవర్గం సత్యచేప్పిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఎన్నికకావట విరసనగా గురువారం కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకత్వానికి శ్రీ వెంగళరావు రాజీనామా చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వెంగళరావు అను యీ రోజు సాయంత్రం మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఒక చోట కలుసుకున్నారు.

శ్రీమతి గాంధి ఇంటిలో సాయంత్రం వీరిద్దరు టీకి అహ్వానించి రాజకీయ పరిస్థితిని చర్చించటం జరిగింది

తర్వాత శ్రీ వెంగళరావు నవ్వుతూ విలేకరులతో మాట్లాడుతూ రాజీనామా సమస్యను అధిష్ఠాన వర్గానికి వదిలివేశానని అన్నారు.

శ్రీ వెంగళరావు రాజీనామా లేఖను కాంగ్రెసుపార్లమెంటరీ బోర్డు ప్రత్యేక సమావేశంలో పుంచుతానని కొంతమంది విలేకరులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన ప్రాయంగా తెలియ చేశారు

కాంగ్రెసు కార్యవర్గానికి తొమ్మిదిమంది సభ్యులను నామినేట్ చేసిన తర్వాత మాత్రమే పార్లమెంటరీ బోర్డు ఏర్పడుతుంది. అదు రోజుల క్రితం శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికై నప్పటికి కార్యవర్గ నిర్మాణాన్ని పూర్తి చేయలేక పోయాడు.

నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చిన శ్రీ వెంగళరావు యీ రోజు ఉదయం శ్రీమతి ఇందిరాగాంధిని తొలిసారి కలుసుకున్నారు

శ్రీమతి గాంధి సంతోషం అనంతరం శ్రీ వెంగళరావు గౌరవంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎదనిమిషాలు పాటు సంభాషణలు జరిపారు

శ్రీ బ్రహ్మానందరెడ్డితో శ్రీ వెంగళరావు సమావేశం 10 నిమిషాల పాటు జరిగింది సమావేశానంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజీనామా సమస్యపై శ్రీ వెంగళరావు దర్శించారని అన్నారు శ్రీమతి గాంధిని కలవకముందు విషయంగూడా శ్రీ వెంగళరావు తెలియచేశారని అయన చెప్పారు రాజీనామాసమస్యపై ప్రస్తుతానికి జానేమి చెప్పదలచుకోలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

పార్లమెంటరీ బోర్డును ఎన్నుకు చేసిన తర్వాత శ్రీ వెంగళరావు రాజీనామా సమస్యను బోర్డు ముందు పుంచటం జరుగుతుందని తెలియ వచ్చింది.

సి.డి.యస్. మొత్తం చెల్లింపుకై విజ్ఞప్తి

మచిలీపట్నం, మే 12

నిర్వంద బోదుపు పథకాన్ని రద్దుచేయాలన్ని హర్షిస్తూ, డిపాజిట్ చేసిన మొత్తాన్ని బాయిదాలలో తిరిగి చెల్లించనందుకు అనేక ట్రేడ్ యూనియన్లు విరసన వ్యక్తం చేశాయి.

యల్. ఐ. సి. కి చెందిన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ యూనియన్‌లు ప్రధానికి టెలిగ్రాంలు. టేలు పంపుతూ, బాయిదాలలో డిపాజిట్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశాయి

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ఉద్యోగుల యూనియన్ కూడా టెలిగ్రాంలు పంపుతూ విరసన వ్యక్తం చేసింది.

ఈ సందర్భంగా ఇక్కడి యల్. ఐ. సి. ఆఫీసు ముందు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

పెట్టుబడిదారులకు బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు

ఆర్థిక మంత్రికి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల అధ్యక్షుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

పెట్టుబడుల మార్కెట్‌ను పునరుద్ధరించేందుకు రానున్న బడ్జెట్‌లో పెట్టుబడిదారులకు సహాయాన్ని, ప్రోత్సహకాలనివ్వవలసిందిగా దేశంలోని స్టాక్ ఎక్స్ఛేంజీల అధ్యక్షులు నేడు ఆర్థిక మంత్రి శ్రీ హెచ్.ఎం పటేల్‌కు విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షుడు శ్రీ హర్భజన్‌సింగ్‌మెహతా నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు ఆర్థిక మంత్రిని కలవగా ఆయన పై మేరకు ఒక మెమోరాండాన్ని సమర్పించింది. డివిడెండ్ ఆదాయంపై పన్ను తగ్గించాలని, నూతన జాయింట్ స్టాక్ కంపెనీలలో పెట్టుబడులకు ప్రోత్సహకాలను యివ్వాలని, తక్కువ కార్పొరేట్ పన్ను విధించాలని మెమోరాండంలో కోరారు.

1974 లో డిబెంచర్ల చెల్లింపుపై ఆంక్షలు విధించి నప్పటినుండి పెట్టుబడుల మార్కెట్ క్షీణించి పోయిందని మెమోరాండం పేర్కొంది

డిబెంచర్లపై వచ్చేఆదాయంలోరు 1000 వరకు పన్నును మినహాయించాలని మెమోరాండంలో కోరారు.

నూతన పరిశ్రమలలో ప్రయివేట్ పెట్టుబడిని ప్రోత్సహించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్నివ్వాలనిమెమోరాండం విజ్ఞప్తి చేసింది.

నాలుగు కొత్తకాల వరి వంగడాలు

న్యూఢిల్లీ, మే 12

విస్తృతమైన పరిశోధనల అనంతరం నాలుగు వరికాలాలు అఖిల భారత వరి పరిశోధన సంస్థ విడుదల చేసింది.

విడుదల చేసినవాటిలో ఐ ఇ టి.2815, ఐ ఇ. టి 2301 ఐ ఇ టి - 3257, ఆర్. ఎన్ టి.42 రకాలున్నాయి.

ఐ ఇ టి-2815 వరి మధ్యకాలపు పంటకు పనికివస్తుంది. ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళలలో వినియోగానికి పనికొస్తుంది. ఐ ఇ టి-2361 త్వరగా పంటకొస్తుంది. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లోని ఎగువప్రాంత భూములకు యీ రకం వరి పనికొస్తుంది ఐ. ఇ టి - 3257 ఆలస్యంగా పంట కొస్తుంది. పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాములలో సాగుకు పనికొస్తుంది. ఆర్. ఎన్ టి 42 ను హిమాచల్ ప్రదేశ్ యివ్వటికి హిమాచల్ ప్రదేశ్‌లో విడుదల చేశారు.

నూనె గింజల ఉత్పత్తి పెంపు ఆవశ్యకత

రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ సి. కృష్ణారావు ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు మే 12

ఎక్కువ విదేశీ మారక ద్రవ్యాన్ని అర్థించడానికి వీలుగా దేశంలో నూనెగింజల ఉత్పత్తిని పెంపు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని రాష్ట్ర వ్యవసాయ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. కృష్ణారావు నేడు నొక్కి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ యూనివర్శిటీ, భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యాన యిక్కడి తెల్లాన్ భవన్‌లో నూనె గింజలపై ఏర్పాటుచేసిన అఖిలభారత సమన్వయ పరిశోధన ప్రాజెక్టు 10 వ వార్షిక వర్కుషాపును ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

నూనె గింజల ఉత్పత్తిలో దేశం వెనుకబడివున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు

1975 సంవత్సరాంతంలో నూనె గింజల ఉత్పత్తి 26 లక్షల టన్నులుమాత్రమే జరిగిందని, కాగా ఆ సంవత్సర లక్ష్యం 30 లక్షల టన్నులు వుందని, మొత్తం ఏడవ ప్రణాళికాలక్ష్యం 120 లక్షలటన్నులు వుందని ఆయన పేర్కొన్నారు.

దేశంలో నూనె గింజల ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల ముందుకు వచ్చిన సవాళ్లను వర్కుషాపులో పాల్గొన్నవారు ఎదుర్కొంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కృషి సంస్థ డైరెక్టర్ డాక్టర్ యస్. ఆర్. కె అనంతరావు అధ్యక్షత వహిస్తూ నూనె విత్తనాల వుత్పత్తి పెంపు చేయడానికి సంబంధించి ఈవర్కుషాపు పరిశీలిస్తుందని పేర్కొన్నారు.

ఇంకా శ్రీయుతులు అప్పారావు, ఎం.వి రెడ్డి తదితరులు మాట్లాడారు.

డాక్టర్ సి. కెంచన్న వందన సమర్పణ చేశారు.

వివిధ వ్యవసాయ యూనివర్శిటీలు ఇతర రంగాల నుండి నూనె రంగాలకు సంబంధించిన దాదాపు 200 మంది శాస్త్రజ్ఞులు ఈ వర్కుషాపు సమావేశాల్లో పాల్గొంటున్నారు.

గతంలో నూనె గింజల ఉత్పత్తిలో సాధించిన అభివృద్ధిని సమీక్షించి దానిని మరింత పెంపొందించడానికి భవిష్యత్ పథకాన్ని రూపొందించే నిమిత్తం ప్రధానంగా యీ వర్కుషాపు నిర్వహించబడుతోంది.

సాత్మ్రత్వ [illegible] అన్నలాన్ సత్రప్రారంభ

[illegible] మే 12

సాంత్వ [illegible] శ్రీ [illegible] 9 [illegible]

1932 లో ఒక సంవత్సరం కాయ [illegible] అనుభవించారు [illegible] వార్త తెలియగానే కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధులు సంఘ అధ్యక్షులు శ్రీ కాటూడ్డ మధుసూదనరావు శ్రీ యలమంచిలి వెంకట్రావు శ్రీ యస్. ఆనందరావులు వెళ్ళి ఆమె మృతదేహంపై పుష్పగుచ్ఛం సమర్పించారు. [illegible] సానుభూతి తెలియారు.

నిడమానూరులో గ్రామీణాపశుగణాభివృద్ధి భవనానికి ప్రారంభోత్సవం

విజయవాడ మే 12

నిడమానూరులో గ్రామీణ పశుగణాభివృద్ధి పూతు కేంద్ర భవనానికి శాస్త్రి పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ డాక్టర్ డి. సంజీవరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామస్థుల సహకారంతో అన్ని హంగులతో రు 25 వేల విలువ గల ఈ ఆధునిక భవనం నిర్మించి పశుగణాభివృద్ధి కేంద్రానికిచ్చినందుకు భవన నిర్మాణ కమిటీ సభ్యులకు, రైతులకు డా॥ సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి అభివృద్ధిలో గ్రామస్థులకు పశుసంవర్ధకశాఖ ఎల్లవేళలా సహాయం చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి గాంధీదాస్ మాటాడుతూ రైతులు పశువులను కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా అభివృద్ధి చేసుకొని అధిక పాల ఉత్పత్తికి తోడ్పడాలన్నారు.

స్థానిక రైతుల సంస్థ ఆఫీసరి డాక్టర్ కృష్ణమూర్తి కూడా మాటాడారు. శ్రీ అయినంపూడి భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

మారుతీ కంపెనీ స్వాధీనానికి డీలర్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

మారుతి లిమిటెడ్‌కు సంబంధించిన రెండు సోదర సంస్థలు అస్తులను, రికార్డులను తక్షణం స్వాధీనపరచేయాలని, లేనట్లయితే రెండుసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మారుతి కారు డీలర్లు నేడు కోరారు.

ఇటీవల ఏర్పడిన మారుతి డీలర్ల అఖిల భారత ఆర్గనైజేషన్ కన్వీనర్ శ్రీటి. అశోరా పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ యీ ప్రత్యామ్నాయాలను ఆమోదించనట్లయితే రు. 2 కోట్ల వరకు గల అడ్వాన్సులను రాబట్టుకునేందుకు కోర్టులకు వెళ్ళవలసి వస్తుందని చెప్పారు.

1972 మధ్యభాగం నుండి 12 నెలల కాలంలో దేశమంతటా 75 మంది డీలర్లను మారుతి కంపెనీ ఎన్నుకు చేసిందని, డీలర్ షిప్ కొరకు ఒక్కొక్కరినుండి ఒకటినుండి మూడు లక్షలవరకు డిపాజిట్లు తీసుకోవటం జరిగిందని తెలిపాడు

అదు నెలలో కార్లు యిపోవని, లేని పక్షంలో ఆలస్యం జరిగితే వడ్డీ చెల్లిస్తామని కంపెనీ హామీ యిచ్చిందన్నారు.

త్వరలోనే కార్లు పంపిస్తామని తెలియజేస్తూ షోరూంలు కట్టుకోవలసిందిగా డీలర్లను 1973 ఎప్రిల్‌లో కంపెనీ కోరింది.

అయితే అప్పులు తీసుకుని పెట్టి బ్యాంకులు నుండి డబ్బు తెచ్చుకున్న పలు మంది డీలర్లు యిప్పటివరకు కారు లభించలేదు వడ్డీ లాభంలేదు అని అన్నారు

ఒక డీలర్ తప్పనిసరి పరిస్థితిలో తన పేరుపై కారు కొనుగోలు చేసి అమ్మి వేశాడు. ఈ విషయం డీలర్‌కు తెలిసి విచారించగా చెక్కులను సొమ్ము చేసుకున్నట్లు తెలిసింది.

దానిపై డీలర్ పోర్జరీ, మోసం కేసులను ఢిల్లీ పోలీసు స్టేషన్‌లో రిజిస్టర్ చేశారు.

జనతాపార్టీలో కేసులున్న వ్యక్తులను చేర్చుకోము

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ పెర్నాండెజ్ ప్రకటన

బొంబాయి, మే 12

అరోపణలు ఏవైనా వున్న వ్యక్తులు తప్పనిసరిగా కోర్టులకు జనతా పార్టీలోకి రిక్రూట్ అరగకపోవటం కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నారు.

బొంబాయి జర్నలిస్టుల యూనియన్ ఏర్పాటుచేసిన పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానమిస్తూ "అరోపణలు వున్న వ్యక్తి విచారణలో పాల్గొనేందుకు సిద్ధంగా వుండాలి దోషి అని తేలేవరకు అవ్యక్తిఅమాయకుడే" అని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

"జనతాపార్టీ సభ్యులకు, పాలకులకు తలదాచుకునేందుకు స్థలం కాదోదు" అని అన్నారు.

జనతాపార్టీలో చేరేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావిస్తూ జనతా పార్టీలో చేరడం ద్వారా ఎంత భయపడ్డామని ఎవరైనా భావిస్తే వారు పొరపాటు పడుతున్నారని చెప్పవలసి వుంటుంది.

తప్పుడు ప్రకారం పరిశుభ్రం కావలసి వుంటుంది అని తెలిపాడు.

కాంగ్రెసుపార్టీ మామూలుగా విడిపోవటం దేశంలో రెండుపార్టీల వ్యవస్థకు తీవ్రమైన పరిణామం కలుగచేస్తుంది, అని ప్రశ్నలకు సమాధానంగా అన్నారు.

కాంగ్రెసుపార్టీ విచ్ఛిన్నమై పోతున్న తీరును చూస్తుంటే జనతాపార్టి ఏకైక ప్రాంతీయ దేశంలో ఏక పార్టీ వ్యవస్థ ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నదని, అని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

ఇందిరాగాంధి సంజయ్‌గాంధీలపై కేసులకు సంబంధించి జనతాపార్టి ప్రభుత్వం నెమ్మదిగా వ్యవహరిస్తున్నదనే అభిప్రాయాన్ని గురించి ప్రస్తావించగా కొంత జాప్యం వున్నమాట వాస్తవమేనని వప్పుకున్నాడు అయితే విచారణ కమిషన్లకు తమ పరిధిలో ముందుకు వెళుతున్నాయి విచారణ కమిషనులకు స్వేచ్ఛనివ్వటం జరుగుతుందనే భయాన్ని తొలగించవలసి వుంటుందన్నాడు.

శ్రీమతి గాంధి, సంజయ్‌గాంధీలపై ప్రత్యేక నేరాలు చేశారని, వారిని వేరుపరిచి శిక్షించవలసి వుందని చెప్పారు.

అత్యవసర పరిస్థితి కాలంలో కొన్ని అత్యాచారాలకు కొంతమంది నిరంకుశ అధికారులు కూడా కారణమేనని, దోషులైన వారందరిపై కేసులు పెట్టి శిక్షించటం జరుగుతుంది అని చెప్పాడు.

నాకు సంబంధించినంతవరకు కక్షసాధింపు అనటంలో గాని లేక అంతా మరిచి క్షమించి అనటంలో గాని సమస్యలేదు. చట్ట ప్రకారం జరగనివ్వండి అని అన్నారు.

బరోడా డైనమైట్ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకోవటంపై మినహాయింపులు ప్రకటించే వాటి శ్రీ ఫెర్నాండెజ్ వివరంగా వివరించారు

కేసుకు సంబంధించి తానేమి చెప్పదలచుకోలేదని, అయితే నియంతృత్వ ప్రభుత్వం వున్నట్లయితే దానిని కూలద్రోసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టినా అది సమర్థనీయమే నని అన్నారు.

'కర్నాటక పి.సి.సి. నాయకత్వంలో ఎటువంటి మార్పులుండవు'

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ వెల్లడి

బెంగుళూరు, మే 12

రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి నాయకత్వంలో ఎటువంటి మార్పులకు అవకాశం లేదని కర్నాటక ముఖ్య మంత్రి శ్రీ డి. దేవరాజ్ ఉర్స్ నేడు పేర్కొన్నారు.

ఢిల్లీలో జరిగిన ఎ ఐ సి. సి. సమావేశంలో పాల్గొని నేడిక్కడికి వచ్చిన అనంతరం వర్తకులవారితో జరిగిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర పార్టీలో ఎటువంటి మార్పు తనకు కనిపించలేదని ఆయన అన్నారు ప్రస్తుతం పార్టి మరింత సమైక్యం కావాల్సిన తరుణం మాసన్నమైందని ఆయన పేర్కొన్నారు. సుభాష్ అస్తూర్‌లో గహా దాదాపు నలుగురు కాంగ్రెసు లెజిస్లేటర్లు జనతాపార్టిలో చేరారని ఆయన తెలిపాడు

ఇటీవలే అస్తూర్ అన మంత్రివర్గం నుండి రాజీనామా చేశారన్నారు.

అరోపణలపై హోంమంత్రికి సమాధానం

తనపైన, తన మంత్రివర్గం పైనా వచ్చిన అరోపణలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి శ్రీచరణ్‌సింగ్ పంపిన లేఖకు తాను త్వరలోనే సమాధానం పంపుతానని శ్రీ ఉర్స్ తెలిపారు.

ఈసారి తాను ఢిల్లీలో వున్నప్పుడు శ్రీ చరణ్‌సింగ్‌ను తాను కలుసుకోలేనని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఎలాంటి అభ్యంతరం లేదు

మైసూరులోని ప్రభుత్వ సిల్క్ వీవింగ్ ఫ్యాక్టరీలో జరిగిన దుర్ఘటన చెప్పబడుతున్నది. 7 కోట్ల సిల్క్ కుంభకోణంపై న్యాయ విచారణ జరపడానికి సంబంధించి తనకెటువంటి అభ్యంతరం ఉండబోదని ఆయన పేర్కొన్నారు.

జొన్న విత్తనాల ఏర్పాట్లు

రాష్ట్రంలో హైబ్రిడ్ జొన్న విత్తనాలు ఏర్పడిన కొరతను అధిగమించే నిమిత్తం మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుండి తగినంత పరిమాణంలో వాటిని పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని కర్నాటక వ్యవసాయ మంత్రి శ్రీ యస్. చిక్కెగౌడ నేడిక్కడ పత్రికలవారికి తెలిపారు

ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటికే 3600 క్వింటాళ్ల విత్తనాలు, మహారాష్ట్ర నుండి 2,000 క్వింటాళ్ల విత్తనాలు రాష్ట్రానికి అందాయని ఆయన అన్నారు

రు. 10 కోట్ల రుణపథకం

రాష్ట్రంలో పన్నెండు మధ్యతరగతి రైతుల సహకారం కింద స్వల్పకాల రుణాలను విస్తరించే నిమిత్తం రు 10 కోట్ల ఎత్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీర్చడానికి సమర్పించిందని శ్రీ గౌడ్ పేర్కొన్నారు

రైతులు విత్తనాలు ఎరువుల కొనుగోలు చేయడానికి గాను వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలికి రుణాలు యివ్వడానికి ముందుకు రావట్లేదని పాతతరగతి వారికి విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోన్నదని తాను తెలిపారు.

కాంగ్రెస్-అన్నాడి.ఎం.కె. పర్వల్లో ప్రతిష్టంభన

మద్రాసు మే 12

వచ్చే నెలలో జరుగనున్న తమిళనాడు శాసనసభ ఎన్నికలలో కలిసి పోటీచేసేందుకు పొత్తు కుదుర్చుకునే విషయమై కాంగ్రెసు - అన్నా డి. యం. కె. ల మధ్య జరుగుతున్న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని కాంగ్రెసు వర్గాలు తెలిపాయి.

234 స్థానాలున్న శాసనసభలో 185 స్థానాలను తమకు కేటాయించాలని మిగిలిన 49 స్థానాలను మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్, ఫార్వర్డు బ్లాకులు వంచుకోవాలని అన్నా డి. యం. కె. పట్టు పడుతున్న కారణంగా నిన్న ప్రారంభమైన చర్చలలో ఎలాంటి పురోగతి కనిపించలేదని ఆ వర్గాలు తెలిపాయి.

లోక్‌సభ ఎన్నికలలో పోటీచేసిన స్థానాల ప్రాతిపదికగా కాంగ్రెసుకు కనీసం 90 స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ కోరుతోందని ఆ వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ 15 స్థానాలను పోట

ఏకపక్ష ఆధిపత్యానికి అమెరికా తాపత్రయం

అణ్వాయుధ పరిమితి ప్రతిపాదనలపై ప్రావ్దా విమర్శ

మాస్కో, మే 12

అణ్వాయుధపరిమితిపై ఏకపక్షంగా అది కర్యం పెంచుకునే అమెరికా ప్రతిపాదనలను "జాగ్రత్తగా విశాకరించాం" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు స్పష్టం చేసింది

రెండు దేశాల మధ్య ఒప్పందం "సాధ్యమూ అత్యంత అవసరం కూడా." అయితే అవతలి పక్షం "మరింత వాస్తవిక బాదం" ప్రదర్శించాలి అని తెలిపింది.

అణ్వాయుధ పరిమితిపై భవిష్యత్ చర్యలకు సోవియట్-అమెరికాల "వాడి ఓస్టక్ ఒప్పందం" ప్రాతిపదిక కాగలదని ప్రావ్దా స్పష్టం చేసింది. కీలకాయుధ పరిమితిపై విన్న ఇక్కడ మళ్ళీ ప్రారంభమైన చర్చలపై ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

అణ్వాయుధ పరిమితిపై రెండు దేశాల మధ్య "గణనీయమైన విభేదాలున్నాయి" అని సోవియట్ అంతర్జాతీయ వ్యవహారాల పత్రిక "మెజ్దున రోద్నాయా జిజన్" రాసింది.

అమెరికా ప్రతిపాదనలను సోవియట్ రెస్పో మాస్కో అంగీకరించ నున్నదన్న భ్రమలను కలిగించ రాదు. అమెరికా ప్రతిపాదనలు ఏకపక్ష ఆధిక్యతను ఉద్దేశించినవి. మాస్కో చర్చలకు ముందే "మానవ హక్కుల" పేరిట కార్టర్ ప్రభుత్వం దుమారం రేపడం దాదుణం అప్పటికే నడలిపోయిన వాతావరణాన్ని ఇది ధ్వంసం చేసింది అని విమర్శించింది.

మే 13 నుండి "ప్రజల తీర్పు" డాక్యుమెంటరీ ప్రదర్శన

బొంబాయి, మే 11

జనతాపార్టీకి విజయం లభించిన 1977 లోక్‌సభ ఎన్నికలను చిత్రీకరించిన ఆనంద్ ఫిల్మ్స్ (న్యూఢిల్లీ) వారు తీసిన కలర్, డాక్యుమెంటరీ చిత్రం "ప్రజల తీర్పు" మే 13వ తేదీ నుండి ప్రధానమైన సినిమా హాళ్ళలో ఫిల్మ్స్ డివిజన్ విడుదలచేస్తుంది

చారిత్రాత్మకమయిన యీ ఎన్నికలలో ప్రపంచంలో కెల్లా పెద్దదయినప్రజాస్వామిక భారతదేశంలో ఎన్నికలు జరిగిన తీరు యీ చిత్రంలో చూపించబడింది.

జనతాపార్టీ అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెసు ఎన్నికల ప్రచారం జరిపిన తీరును చిత్రీకరించడం జరిగింది.

ఎన్నికయిన జనతాపార్టీ సభ్యులు లాస్ట్ ఫూట్ వద్ద ప్రతిజ్ఞ తీసుకోవడం, ప్రధానిగా మొరార్జీ ఎన్నికకు సంబంధించిన దృశ్యాలు కూడా యీ చిత్రంలో వున్నాయి.

సోవియట్ ఉపరక్షణ మంత్రి వాసిలోవ్‌స్కీ భారత పర్యటన

న్యూఢిల్లీ మే 13

సోవియట్ ఉప రక్షణ మంత్రి, పదాతి దళాల అధిపతి జనరల్ ఐ జి వాసిలోవ్‌స్కీ భారతదేశంలో ఈనెల 23 నుండి ఐదు రోజులపాటు పర్యటించనున్నారు.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఆయన వస్తున్నారు.

ప్రధాని మొరార్జీ, రక్షణ మంత్రి జగ్‌జీవన్‌రామ్, సర్వసైనాధిపతి జనరల్ రైనా లతో ఆయన చర్చిస్తారు. రక్షణ శాఖ సీనియర్ అధికారులతో సంప్రదిస్తారు.

సోవియట్ ప్రైమాకి దళ ప్రత్యేక విమానంలో 23 వ తేదీన ఆయన వస్తారు తిరిగి మే 28 వ తేదీన సోవియట్ వెళతారు. కొంతకాలం క్రితం యిచ్చిన ఆహ్వానంపై ఆయన వచ్చినప్పటికీ పావ్‌లోవ్‌స్కీ పర్యటనకు ప్రత్యేక ప్రధాన్యత అందని సమాచార్ కథనం. సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో వచ్చి వెళ్ళిన వెంటనే వారాలకే పావ్‌లోవ్‌స్కీ రావడం గమనార్హమని రాజకీయ పరిశీలకులంటున్నారు.

రక్షణ, ఉత్పత్తి రంగంలోనూ, రక్షణ సహకారంలోనూ భారత సోవియట్‌లను పన్నిహిత సంబంధాలున్నాయి సోవియట్ నుండి రక్షణ పరికరాలను భారత్ కొనుగోలు చేస్తుంది. గతంలో సోవియట్ నౌకా దళాధిపతి గోర్షకోవ్ భారత్ పర్యటించిన నాటి రక్షణమంత్రి, అధికారులతో చర్చించారు.

అలీన దేశాల జర్నలిస్టుల మహాసభ ఏర్పాట్లు

బాగ్దాద్ మే 13

జరుగబోయే అలీన దేశాల జర్నలిస్టుల అసోసియేషన్ల మహాసభ నేపథ్యంలపై జర్నలిస్టులు యిక్కడ చర్చలు ప్రారంభించారు

మహాసభ నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై ఇక్కడ జరుగుతున్నసమావేశంలో ఇరాక్, సిరియా, అల్జీరియా, యుగోస్లావియాలు పాల్గొని వచ్చే సంవత్సర ఆరంభంలో జరుగబోయే మహాసభ వివరాల రూపొందిస్తున్నారు

బ్యూనోస్ ఐరిస్‌లో జరిగిన అలీన దేశాల సమన్వయ కమిటీ సమావేశంలో బాగ్దాద్ మహాసభను నిర్వహించారు.

అలీనదేశాలకు చెందిన రేడియో టెలివిజన్ సంస్థల మొదటి సమావేశానికి ఈ మధ్య కాలంలో ఏర్పాటు జరుగుతున్నాయని యుగోస్లావియా న్యూస్ ఏజన్సీ టాంజగ్ తెలిపింది.

ఎల్ సాల్వడార్ విదేశాంగ మంత్రి హత్య

సాన్ సాల్వాడార్, మే 13

మూడు వారాల క్రితం గెరిల్లాలచే అపహరించబడిన ఎల్‌సాల్వడార్ విదేశాంగ మంత్రి మారికో బోర్గనోవోపాల్ శవం మోస్కో ఇక్కడికి చేరువలో కనిపించింది.

39 ఏళ్ళ వయసు గల ఆ మంత్రి శిరస్సుపై రెండుసార్లు కాల్పులు జరిగాయి.

ఆయనను అప్పగించాలంటే 37 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్న గెరిల్లాల డిమాండ్‌ను ప్రభుత్వం నిరాకరించడంతో మంత్రి హత్య జరిగింది.

ఐ.రా.స. మానవ హక్కుల కమిషన్‌లో మూడు ఆఫ్రికా స్థానాలు

న్యూయార్క్, మే 13

మానవ హక్కుల కమిషన్‌లో మూడు ఆఫ్రికాస్థానాలకు ఈజిప్టు బహిష్కోస్టు: సెనెగల్ ప్రతినిధులను విన్న ఐక్యరాజ్య సమితి అర్థిక, సాంఘికమండలి ఎంపిక చేసింది. ఆఫ్రికాగ్రూపువారు బురుండి, ఇథియోపియా లను బహిష్కోస్టుతో పాటుగా సిఫారసుచేసింది. సెనెగల్, ఈజిప్టు ఇండిపెండెంట్‌గానే మిగిలిపోయాయి.

డిపార్టుమెంటల్ కార్యదర్శుల పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, మే 13

కేంద్ర ప్రభుత్వం విన్న పెద్దఎత్తున డిపార్టుమెంటల్ కార్యదర్శుల పునర్వ్యవస్థీకరణ జరిపింది.

రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి జె ఫెర్నాండెజ్ ఆర్థిక శాఖ కార్యదర్శిగా కొత్తగా నియమించబడ్డారు.

భారత్ హెవీ, ఎలక్ట్రికల్‌సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. కృష్ణమూర్తి భారీ పరిశ్రమలశాఖ కార్యదర్శిగా వుంటారు

డాక్టర్ అజిత్ మజుందార్ ప్రణాళికా సంఘం కార్యదర్శిగాను, ప్రస్తుత ప్రణాళికా సంఘ కార్యదర్శి శ్రీ యస్. కె. రావు జాతీయ శాఖ కార్యదర్శిగా వుంటారు.

పునరావాసశాఖ కార్యదర్శి శ్రీ పి. సథనయాం విద్యాశాఖ కార్యదర్శిగాను బ్యూరో ఆఫ్ కాస్ట్స్ చైర్మన్, శ్రీ యస్. యస్. మురారే పారిశ్రామికాభివృద్ధి శాఖ కార్యదర్శిగాను పారిశ్రమికశాఖ కార్యదర్శి శ్రీమంతోష్‌సోంధ ఉక్కు, గనులమంత్రిత్వశాఖ కార్యదర్శిగాను తమిళనాడు గవర్నర్ సహాయదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం విద్యుత్‌శాఖ కార్యదర్శిగాను, శ్రీ యస్ బెనర్జీ రక్షణోత్పత్తి శాఖ కార్యదర్శిగాను, శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం ఆహార శాఖ కార్యదర్శిగాను అర్థిక మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి-శ్రీ పి కృష్ణమూర్తికంపెనీ వ్యవహారాలశాఖ కార్యదర్శిగాను నియమించబడ్డారు.

పై కార్యదర్శులు పదవిని స్వీకరించే తేదీనుండి పై నియామకాలు అమలులోకి వస్తాయి.

జనతా, మార్క్సిస్టుపార్టీ చర్చల్లో ప్రతిష్టంభన

—పశ్చిమబెంగాల్ సీట్ల సర్దుబాటుపై

కలకత్తా, మే 17

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో సీట్లసర్దుబాటుపై జనతాపార్టీ మార్క్సిస్టు పార్టీ నాయకత్వాలగల వామపక్ష కూటమికి మధ్య జరిగిన మూడవదఫా చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది.

45 నిమిషాలపాటు జరిగిన చర్చల అనంతరం మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ జ్యోతిబసు విలేకరులతో మాట్లాడుతూ సీట్ల సర్దుబాటుపై తిరిగి చర్చలు జరిగేందుకు ప్రస్తుతానికి అవకాశంలేదని ఆయన అన్నారు.

జనతాపార్టీ, వామపక్షకూటమి మధ్య చర్చలు విఫలమైనట్లేనా? అని విలేకరులు ప్రశ్నించగా ప్రస్తుత పరిస్థితి తమ తమ పార్టీల ఆధిపత్యవర్గాలకు నివేదించాలని రెండు పక్షాలు అంగీకరించినందున చర్చలు విఫలమైనట్లు తాము చెప్పదలచుకోలేదని అన్నారు.

ఎన్నికలలో పోటీ చేయటానికి జనతా పార్టీ, వామపక్షకూటమి రెండు జాబితాలను సిద్ధం చేశాయి. ఆ తరువాత కొన్ని మార్పులు చేయడం జరిగింది.

అయితే జనతా పార్టీ తమకు 90 స్థానాలను మాత్రమే కేటాయించటానికి సిద్ధపడిందని, అది తనకు అంగీకారం కాదని అన్నారు.

సీట్లు, ఓటర్లకు సంబంధించిన లెక్కలపై అభిప్రాయపడడం, గత ఎన్నికల ఫలితాలను ప్రాతిపదికగా తీసుకొనటం ఆమోదయోగ్యం కాదని అన్నారు. రాజకీయాలు పూర్తిగా భిన్నమైనవని చెప్పారు.

గత నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీలు సాధించిన ఓట్లు, సీట్ల శాతంపై రెండు వర్గాలు తీవ్రంగా విభేదించాయి

జనతాపార్టీ తరపున శ్రీయుతులు అశోక్ క్రిష్ణదత్, సుబీర్‌ధారా, సుకుమార్ బెనర్జీ, వీరేన్‌మిత్రా, డి.యన్.లాహిరీలు చర్చల్లో పాల్గొన్నారు వామపక్ష కూటమి తరపున శ్రీయుతులు జ్యోతిబసు ప్రమోద్‌దాస్‌గుప్తా, సత్యసాధన్ ముఖర్జీ, మహన్‌పాత్ర, అశోక్‌ఘోష్, రామ్ ఛటర్జీలు చర్చల్లో పాల్గొన్నారు.

రాజస్థాన్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ

న్యూఢిల్లీ, మే 12

రాజస్థాన్ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ గిరిధర్ లాల్‌వ్యాస్ అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల కమిటీని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న నియమించారు కమిటీలో మొత్తం 14 మంది సభ్యులను నియమించారు.

ఈ కమిటీలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషి, కేంద్ర మాజీ మంత్రులు శ్రీయుతులు రామ్‌నివాస్ మీర్డా, జగన్నాథపహాడియాలు వున్నారు. కేంద్ర విద్యాశాఖ మాజీ మంత్రి శ్రీ నూరుల్ హసన్‌ను ఎ ఐ సి. సి. పరిశీలకునిగా నియమించారు.

కొబ్బరి చెట్టు మొగిలో ఖైదీ నిరసన వ్రతం

కన్నూరు, మే 13

త్రిచూరు జిల్లాలోని నియ్యూరు జైలుకు తనను బదిలీ చేస్తున్నందుకు నిరసనగా ఇక్కడి సెంట్రల్ జైలులోని ఒక ఖైదీ, మొయిదీన్‌కోయా 10 5 మీటర్ల ఎత్తుగల కొబ్బరి చెట్టు మొగిలో లారీ వర్షం కురుస్తున్నప్పటికీ కొన్ని గంటలపాటు కూర్చుని నిరసన తెలిపాడు.

అతనిని క్రిందికి తెచ్చేందుకు ప్రయత్నించిన వార్డర్లు,అగ్నిమాపక దళంవారిని దగ్గరికిరానుండా వారిపై కొబ్బరి కాయలు విసిరాడు.

ఇంతలోనే సాయంకాలమైంది. కొబ్బరి కాయలుకూడా అయిపోయాయి. దొంగతనంకేసులో మూడున్నర సంవత్సరాల శిక్ష పడ్డ కోయాను కిందికి దించాడు.

చిత్తూరు సెక్యూరిటీగార్డుల రిక్రూట్‌మెంటు

తిరుపతి, మే 13

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సుకు చెందిన సెక్యూరిటీగార్డుల రిక్రూట్‌మెంట్ ఈనెల 16 వ తేదీన ఉదయం 8 గంటలనుండి చిత్తూరు జిల్లా పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతుంది. 1977 జనవరి నాటికి 18 పైన, 25 ఎండ్లలోపు వుండాలి. షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన వారికి 30 ఎండ్ల వరకు అనుమతించబడును. ఎత్తు 167 సెం. మీ. ఛాతీ 81–86 సెం. మీ. వుండాలి 8వ తరగతి కృతార్థులై వుండాలి. ఉన్నత విద్యకు ప్రాధాన్యత వుంటుంది. వేతనం 210–270 (అలవెన్సులతో) వుంటుంది. అభ్యర్థులకు టి. ఎ., డి. ఎ.లు చెల్లించబడవు. (వి. వి.)

నేరస్థుడు నిక్సన్

వాషింగటన్ మే 12

వాటర్‌గేట్ కుంభకోణంలో "నిక్సన్ చట్టాన్ని ఉల్లంఘించారు. అవిశ్వసనీయమైన నేరాలు చేశారు" అని అమెరికా అధ్యక్షుడు కార్టర్ అన్నారు.

"ఆయన చట్టాన్ని అతిక్రమించాడని నా వ్యక్తిగత అభిప్రాయం...ఆయన అవిశ్వసనీయమైన నేరాలుచేశారనుకుంటున్నాను ఆయన గురించి ఆయనకున్న అభిప్రాయాలను నేను నమ్ముతా" అని నిక్సన్ ఇటీవల ఇస్తున్న టెలివిజన్ ఇంటర్వ్యూలపై వ్యాఖ్యానిస్తూ కార్టర్ అన్నారు.

లండన్ సమావేశంలో యూరప్ నాయకులతో చర్చల సందర్భంగా ఈ ఇంటర్వ్యూలు ప్రస్తావనకు వచ్చాయన్నారు. మళ్ళీ వాటర్ గేట్‌ను తవ్వితీయడాన్ని నేనుపుడు నిరసించారన్నారు. నిక్సన్ మొదటి ఇంటర్వ్యూలో చిన్న భాగం చూశానని, దానివల్ల నిక్సన్‌పై తన అభిప్రాయం మారలేదన్నారు.

ఇంటర్వ్యూల అనంతరం ప్రధాని పాయ పేకరణనుబట్టి "నేనిప్పుడుచెప్పినవిషయాన్నే అత్యధికులు అంగీకరిస్తున్నారు" అని తెలిసిందన్నారు.

పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అమెరికా ఒప్పుకోవాలని కార్టర్

వాషింగ్టన్, మే 12

పాలస్తీనా వారికి రాజ్యం ఇవ్వనంత వరకూ "శాశ్వతమైయారో" శాంతికి అవకాశముండబోదని, అమెరికా దీన్ని అంగీకరించాలని అధ్యక్షుడు జిమ్మీకార్టర్ వెడికడ్డత్రికా గోష్ఠిలో అన్నారు.

ఇజ్రాయిల్‌తో తమ "ప్రత్యేక సంబంధాలు" కొనసాగడం శాంతికి ముందు షరతు అన్నారు.

గత వారం లండన్‌లో నాటో సమావేశానికి ఆయన హాజరయ్యారు. జె పి వాలో సిరియా అధ్యక్షుడు అసాద్‌తో చర్చించారు.

పశ్చిమాసియాలో శాంతి అవకాశాలు దాలా దూరం ఉన్నాయని కార్టర్ అన్నారు. పాలస్తీనా విముక్తి సంస్థతో తనకెలాంటి సంబంధాలు లేవన్నారు.

తాను అధ్యక్షుడుగా వున్నంతకాలం ఇజ్రాయిల్‌తో సంబంధాలు శాశ్వతంగా ఉంటాయన్నారు.

మారుతీపై త్వరలో దర్యాప్తు

న్యూఢిల్లీ, మే 13

మారుతీ వ్యవహారంలో దర్యాప్తు కై ఉన్నతాధికార కమిషన్ మత్వరలో నియమిస్తామని న్యాయశాఖమంత్రి శ్రీశాంతిభూషణ్ చెప్పుకొచ్చారు.

విచారణ జరిగే ముందు ఈ విషయమై ప్రశ్నలకు సమాధానం ఇవ్వబోనని చెప్పారు. "కొంతకాలం ఓపికపట్టండి" అని విలేకరులతో అన్నారు.

మారుతీని మూసివేస్తున్నందున విచారణ కమిషన్ నియమించేవరికి ఏమన్నా మిగులు తుందా? అని పత్రికల వారడిగారు. మూసివేసే దురాభాస్తువస్తే అది కంపెనీ ఆస్తుల స్వాధీనానికే వస్తుందన్నారు. కంపెనీ పరిగణనచేయడం లేదనుకుంటే రుణాలిచ్చినవాడు దరఖాస్తు చేయువచ్చునన్నారు. ముందు రుణాలిచ్చినవాడు తర్వాత వాటాదార్లు ఈ విషయం తెలిపారని చెప్పారు.

వివిధ కమిషన్‌ల నియామకంలో జాప్యం గురించి ప్రస్తావిస్తూ ఇదివరోజాలకు నేరుగా సంబంధించిన వ్యవహారమనీ, తగు తర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నాలుగు జాతీయ పార్టీలు

న్యూఢిల్లీ, మే 13

జనతాపార్టీని ఎన్నికల కమిషన్ గుర్తించడంతో యిపుడు దేశం నాలుగుజాతీయ పార్టీలను కలిగి వుంది. మిగతా మూడు కాంగ్రెస్, భారత కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీలు.

పాక్ సైన్యాధికార్ల రాజీనామా

ఇస్లామాబాద్, మే 13

దేశ ఆంతరంగిక రాజకీయ ఆందోళనను అణచివేసేందుకు సైన్యానికి యిచ్చిన పాత్రకు విరసనగా ముగ్గురు పాకిస్తాన్ సైన్యం బ్రిగేడియర్లు రాజీనామా చేశారు.

ముగ్గురు బ్రిగేడియర్లు మార్షల్‌లా విధించిన లాహోర్‌లో వున్నట్లు విశ్వసనీయ వార్తలు తెలిపాయి.

అన్ని స్థానాలకు జనతా, మార్క్సిస్టుపార్టీల పోటీ

మొత్తం 147 స్థానాలకు జనతాపార్టీ, మార్క్సిస్టుపార్టీలు పోటీ చేస్తాయని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ తెలిపారు.

మార్క్సిస్టుపార్టీకి రెండు సీట్లు

ఢిల్లీ వెళ్ళే ముందు విలేకరులతో మాట్లాడుతూ మార్క్సిస్టుపార్టీకి రెండు సీట్లను కేటాయించాలని జనతాపార్టీ ఎన్నికల కమిటీ నిర్ణయించిందని అన్నారు. మార్క్సిస్టుపార్టీ నాలుగు సీట్లను కోరిందని చెప్పారు.

జనతాపార్టీ పోటీనేసే 145 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయిందని, తాను ఢిల్లీకి వస్తానని అన్నారు.

విలీనంముందు సి.ఎఫ్.డి.లో చేరిన వారికి టిక్కెట్ల నిరాకరణ

పాట్నా, మే 13

జనతాపార్టీలో విలీనానికి ముందు సి ఎఫ్ డి.లో చేరినవారికి పార్టీటిక్కెట్లు ఇవ్వరాదని జనతా ఎన్నికల కమిటీ నిర్ణయించింది

ఆంధ్ర ఫౌండ్రీ, మెషినరీ కంపెనీపై కేసు

ప్రభుత్వం నిర్ణయించినట్లు కార్మికమంత్రి వెల్లడి

హైదరాబాద్, మే 13

132 మంది కార్మికులను రిట్రెంచ్ చేయడంతోపాటు గత సంవత్సరం మే 10 నుండి 244 మంది కార్మికులను లే ఆఫ్ చేసినందుకు హైదరాబాద్‌లోని ఆంధ్ర ఫౌండ్రీ అండ్ మెషినరీ కంపెనీపై కేసు పెట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

విజయవాడలోని తన కార్యాలయంలో పత్రికా విలేకరులకు కార్మిక మంత్రి శ్రీ అంజయ్య నేడు పై విషయాన్ని తెలియజేశారు.

అంతకుముందు ఈ కంపెనీ గత సంవత్సరం మార్చి 27నుండి మే 2 వరకు లే ఆఫ్ ప్రకటించటానికి లేబర్ కమిషనర్ అనుమతి కోరిందని అన్నారు.

లే ఆఫ్‌కు అనుమతించిన గడువు ముగిసిన తరువాత మొత్తం 244 మంది లేఆఫ్ చేయబడిన కార్మికులలో 100 మందిని మాత్రమే యాజమాన్యం తిరిగి తీసుకుందన్నారు.

కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా సహకార పంచదార ఫ్యాక్టరీలకు రు. 7 కోట్లు విలువగల యంత్ర పరికరాలను ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వం ఈ కంపెనికి అర్థరుణ యిచ్చింది అర్థరుణ యిచ్చినప్పటికి కంపెనీ లే ఆఫ్ ను తొలగించలేదని అన్నారు.

లే ఆఫ్ చేయబడిన కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని లేబర్ కమిషనర్ యిచ్చిన ఉత్తర్వులపై కంపెనీ యాజమాన్యం హైకోర్టులో రిట్ దాఖలు చేసింది.

జనవరి 21 న హైకోర్టు రిట్ పిటిషన్‌ను కొట్టివేసింది.

హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయవలసిందిగా జనవరి 28 న యాజమాన్యానికి కార్మికశాఖ నోటీసు యిచ్చింది.

సంస్థ నోటీసుకు సమాధానం యివ్వకపోగా మే 11 వ తేదీ నుండి మరో 132 మంది కార్మికులను రిట్రెంచ్ చేయాలని మే 10 న నిర్ణయించింది.

ఇట వ్యతిరేకమైన లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్లకు పూనుకున్నందుకు కంపెనీపై కేసు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ అంజయ్య తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం కార్మికులను పూర్తిగా బలపరుస్తున్నదని అన్నారు.

రెండవరోజు నిరాహారదీక్ష

కొత్తగూడెం, మే 13

కొత్తగూడెం బొగ్గుగని పీ-ఎ ఇంక్లయిన్ వద్ద మేనేజరీ కార్యాలయం ఎదుటగా కార్మికులు తమ న్యాయమయిన కోర్కెల సాధనకు చేస్తున్న నిరాహారదీక్ష నేడు రెండవ రోజు కూడా కొనసాగుతోంది. రెండవరోజు రిలే నిరాహారదీక్షలో శ్రీయుతులు సయ్యద్ అప్జల్, ఈసం రాములు, మీర్ అతుల్లా, సాక్షి నారాయణ, కొయ్యాడ మల్లయ్యలు పాల్గొన్నారు.

15 సీట్లకు సి.పి.ఐ. అభ్యర్థుల ఎంపిక పంజాబ్ లో

చండీఘర్, మే 13

జూన్ 12వ తేదీన పంజాబ్ రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో భారత కమ్యూనిస్టుపార్టీ పోటీచేసే 15 మంది అభ్యర్థుల్లో రద్దయిన సభలోవున్న నలుగురు సభ్యులు వున్నారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ మల్లా యీవిషయాన్ని నేడిక్కడ ప్రకటించారు.

తక్కిన మూడు సీట్లు డాంపూర్, సమాల, బదార్‌సాహెబ్ నియోజక వర్గాలకు అయా ప్రాంతాల శాఖలతో సంప్రదించి రెండు రోజుల్లో ప్రకటిస్తామన్నారు.

కాంగ్రెసుతోకుదిరిన ఎన్నికల ఒప్పందం ప్రకారం కమ్యూనిస్టు పార్టీ 18 సీట్లకు పోటీ చేసింది. 1972 ఎన్నికల్లో పార్టీకి 13 సీట్లకు పోటీచేసింది. రాష్ట్ర కార్యవర్గం 15 మంది అభ్యర్థులను ఏకగ్రీవంగా ఆమోదించినదని శ్రీ మల్లా తెలిపారు.

పెండ్లి బృందం కారు, ట్రక్కుతో ఢీ కొని తొమ్మిదిమంది మృతి

నడియాడ్, మే 13

ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరంలోని రాధావనాడ్ గ్రామంవద్ద జాతీయరహదారిలో నిన్న పెండ్లి జనంతో వెళుతున్న కారు, ట్రక్కుతో ఢీ కొన్న పరిణామంగా తొమ్మిది మంది మృతి చెందారు. అయితే నూతన వధూవరులు ఆ కారులో లేనందువల్ల మృత్యు ముఖంనుంచి తప్పించుకున్నారు.

మృతి చెందిన వారిలో ఇద్దరు యువకులు వివాహం నిశ్చయంచబడిన వారు వున్నారు.

వెదురు కర్రలతో నింపిన ట్రక్కు మహారాష్ట్రనుండి జాంనగర్ వెళ్లుతున్నది.

పెండ్లి బృందం కారు నైరామండి నడియాడ్ వెళుతున్నది. ట్రక్కు డ్రయివరును అరెస్టు చేశారు.

రాష్ట్రంలో ప్రాథమిక, సెకండరీ విద్యకు రు. 57.52 కోట్లు 1976-77 లో

హైదరాబాద్, మే 13

రాష్ట్రంలో ప్రాథమిక, సెకండరీ విద్యకు 1976-77 లో పంచాయతీరాజ్ సంస్థలకు రు. 57 52 కోట్లు విడుదల చేశారు.

రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల అధీనంలో 32 438 ప్రాథమికపాఠశాలలు, 2998 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, 2429 హైస్కూల్స్ వున్నాయి. ఈ పాఠశాలలో మొత్తం 40 లక్షలమంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు.

రాష్ట్రంలో 1954 లో పంచాయతీరాజ్ వ్యవస్థ నెలకొల్పిన అనంతరం పాఠశాలల విద్యార్థుల సంఖ్య రెట్టింపయినప్పటికీ ప్రస్తుతం యింకా 7,001 గ్రామాలలో పాఠశాలలు లేవు. (వి. వి.)

ఒరిస్సాలో మొత్తం సీట్లకు కాంగ్రెస్ పోటీ

జనతాపార్టీచే మార్క్సిస్టులకు 2 సీట్ల కేటాయింపు

భువనేశ్వర్, మే 13

ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టి మొత్తం 147 స్థానాలకు పోటీ చేస్తుందని ఎ ఐ సి.సి. పరిశీలకుడు శ్రీ వి యన్. గాడ్గిల్ నిన్న యిక్కడ తెలియజేశారు.

మహారాష్ట్ర పి. సి సి. సమావేశానికి హాజరయ్యే నిమిత్తం బొంబాయికి బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీతో సర్దుబాట్లకు ప్రదేశ్ ఎన్నికల కమిటీ వ్యతిరేకతను తెలియజేసిందని అన్నారు.

ఈ దృష్ట్యా, కాంగ్రెసుతో సర్దుబాట్లు చేసుకోరాదని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించినందున జాతీయ స్థాయిలో ఈ విషయంపై కమ్యూనిస్టుపార్టీనాయకత్వంతో చర్చించే ప్రశ్నే ఉదయించబడదని అన్నారు.

బీహార్ కాంగ్రెస్ మినహా యితర పార్టీల నుండి జనతాపార్టీలో చేరినవారికికూడా ఈ సూత్రం వర్తింపజేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ రద్దు ఆందోళన సందర్భంగా లెఫ్టిస్టులద్దు విధించిన పాత్ర దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ లెఫ్టిస్టులద్దు జనతాపార్టీ భాగస్వామ్య పార్టీలకు చెందివుండి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పిలుపు మేరకు రాజీనామా చేయటానికి తిరస్కరించారు. తరువాత వారంతా ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు.

పత్రికా వార్తలపట్ల శ్రీ వెంగళరావు విచారం

బ్రహ్మానందరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, మే 13

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తల పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తనతో విచారం వ్యక్తం చేశారని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

పదవిలో కొనసాగవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు విజ్ఞప్తి చేయకపోయినట్లయితే తన రాజీనామా నిర్ణయం తిరగులేనిదని శ్రీ వెంగళరావు చెప్పినట్లు కొన్ని పత్రికలు ప్రకటించాయి.

శ్రీ వెంగళరావు రాజీనామాను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు పరిశీలించగలదని శ్రీ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీరెడ్డిని పార్టీ నాయకత్వం నామినేట్ చేయటానికి విరసనగా శ్రీ వెంగళరావు రాజీనామా చేశారు. అయితే వీరిద్దరిమధ్య నిన్న శ్రీమతి ఇందిరాగాంధీ రాజీ కుదిర్చారు.

మారుతీ వ్యవహారం

మారుతీ వ్యవహారంలో దర్యాప్తుకై ఉన్నతాధికార కమిషన్ మత్వరలో నియమిస్తామని న్యాయశాఖమంత్రి శ్రీశాంతిభూషణ్ చెప్పుకొచ్చారు.

విచారణ జరిగే ముందు ఈ విషయమై ప్రశ్నలకు సమాధానం ఇవ్వబోనని చెప్పారు. "కొంతకాలం ఓపికపట్టండి" అని విలేకరులతో అన్నారు.

మారుతీని మూసివేస్తున్నందున విచారణ కమిషన్ నియమించేవరికి ఏమన్నా మిగులు తుందా? అని పత్రికల వారడిగారు. మూసివేసే దురాభాస్తువస్తే అది కంపెనీ ఆస్తుల స్వాధీనానికే వస్తుందన్నారు. కంపెనీ పరిగణనచేయడం లేదనుకుంటే రుణాలిచ్చినవాడు దరఖాస్తు చేయువచ్చునన్నారు. ముందు రుణాలిచ్చినవాడు తర్వాత వాటాదార్లు ఈ విషయం తెలిపారని చెప్పారు.

వివిధ కమిషన్‌ల నియామకంలో జాప్యం గురించి ప్రస్తావిస్తూ ఇదివరోజాలకు నేరుగా సంబంధించిన వ్యవహారమనీ, తగు తర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కవులూరులో హైస్కూలు ప్రారంభం

విజయవాడ, మే 13

కృష్ణాజిల్లాలోని హైస్కూల్స్‌కు అవసరమయిన పర్మిషన్లను త్వరలో పరిశీలన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ పి. యస్. రావు ప్రకటించారు.

ఇక్కడకు 20 కిలోమీటర్లదూరంలోగల కవులూరులో శ్రీచక్ర, శ్రీ గోగినేని గణగోపాలరావు జిల్లా పరిషత్ హైస్కూలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని. కోటేశ్వరరావు స్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేశారు.జిల్లాలో144 స్కూలు భవనాలు వుండగా ఐదు భవనాలు మాత్రమేదాతల వలన విద్యాశాఖ బడిశాయని ప్రకటించారు. ఈస్కూలు భవనంలో ఇంకా ఐదు గదులను నిర్మించడానికి విరాళాలివ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశ

ముచ్చటయిన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు

విశాఖపట్నం పోర్టుట్రస్ట్ టెండరు నోటీసు

"పబ్లిక్ స్టేషన్‌నుండి డి. ఎల్ బి. రోడ్డు జంక్షన్ వరకు సాలిగ్రామ పుంపద్ద రోడ్డు వెడల్పు చేయుటలో కలుపుకుని రోడ్డు రీ సర్వేసింగ్ చేయుట" (ఎస్టిమేషన్ మొత్తం రు 35 824-00 పని కొరకు సీలు వేసిన టెండర్లు నిర్ణీతాధికారులు అనుభవము గల కాంట్రాక్టర్లు నుండి 3-6-77 సాయంత్రం 3-00 గంటలవరకు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంత్రము 3-00 గంటల తరువాత తెరువబడును.

పై తేదీ, సమయం తరువాత వచ్చిన టెండర్లు అంగీకరింపబడవు. టెండరుదారుడు గతంలో ఇలాంటి పనులనే చేసినట్లు రుజువు పరచు పత్రాలను, ప్రస్తుత పాల్వెర్సీస్ సర్టిఫికెట్, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్, పరం అయినట్లయితే పార్టనర్ షిప్ డీడ్ దాఖలుచేసి టెండరు ఫారమును పొందవచ్చును.

అభిలాషగల టెండరుదారు టెండరు డాక్యుమెంట్లు పొందుటకొరకు ఫైనాన్షియల్ అడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టుట్రస్టు (అకౌంటేషన్ 385) వారికి రు. 50/- (ఎనిది రూపాయలు మాత్రం) చెల్లించి రసీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టుట్రస్టు విశాఖపట్నం వారికి పాదములందప్పయికొరకు పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపాలి. డాక్యుమెంట్లు పోస్టుద్వారా కావలసినవారు పోస్టేజి చార్జీలకంద అదనంగా రు 10/- లు చెల్లించవలెను. డాక్యుమెంట్లు పోస్టులో పంపబడతాయి. టెండరు డాక్యుమెంట్ల ఖరీదుకు పోస్టేజ్ చార్జీలను చెల్లించిన మొత్తము ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి ఇవ్వబడదు.

పై దానితో సంబంధం లేకుండా ఎట్టి కారణము తెలుపకనే ఏ పార్టీకైనా టెండరు పేపరు జారీ చేయరాదు లేదా నిరాకరించుటయు అని కాము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (యం.) వారికి తలము.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (యం)

మార్కెట్ ధరలు

విజయవాడ మే 13

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 12-5-77 నాటి లోకు ధరలు (క్వింటాల్‌నకు సంచి తప్పులు. వస్తులు మినహా)

ధాన్యం		
	మసూరి	అమ్ముడు
విజయవాడ	102.00	88 00
బియ్యం		
విజయవాడ	184 00	155-00
అపరాలు		
	కందులు	మినుములు
విజయవాడ	235 00	270 00
రాజమండ్రి	210 00	280 00
గుంటూరు	260 00	280 00
	పెసలు	శనగలు
విజయవాడ	210.00	160-00
రాజమండ్రి	210 00	—
గుంటూరు	200 00	165 00
వేరుశెనగ		
	పప్పు	నూనె
విజయవాడ	—	940 00
నంద్యాల	—	860-00
ధనియాలు		
విజయవాడ		675.00
పసుపు		
	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	560 00	460 00
కడప	480.00	455 00
మిర్చి		
	1వ రకం	2వ రకం
గుంటూరు	750 00	650 00
చింతపండు		
	1వ రకం	2 వ రకం
విజయవాడ	440-00	300 00
కొబ్బరికాయలు (1000 కొత్తవి)		
విజయవాడ	700 00	800 00
పాలకొల్లు	600 00	800 00
బంగారం-వెండి		
		10 గ్రాములకు
బంగారం స్టాండర్డ్		644 00
వెండి ప్యూరిటీ కిలో		1268 00

తనికెళ్ళ మహిళా మండలి ఆదర్శ కృషి

అమ్మం, మే 12

అమ్మం తాలూకా తనికెళ్ళ మహిళా మండలి ఆదర్శ కృషి ఫలితంగా కేంద్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం తరఫున మంజూరు చేయబడిన 43 800 రూపాయలను స్టేట్ బ్యాంకు నుంచి అభించిన డబ్బును స్థానిక బలహీన వర్గాలకు చెందిన 30 మంది మహిళలకు ఉపాధి కల్పన నిమిత్తం గేదెలు కొనుక్కునేందుకు అప్పులిచ్చారు.

ఇంతేగాక గ్రామ మహిళా మండలి నిధి నుంచి మరో రు గురు స్త్రీలకు గొర్రెలను కొనుక్కునేందుకు అప్పుగా తలా రెండు వందలు ఇచ్చారు.

ఈ గ్రామంలో మహిళామండలి ఏర్పడిన తర్వాత రు. 5 వేలతో ఒక కార్యాలయాన్ని నిర్మించుకొని ఆదర్శవంతంగా నడుపుతున్నారు ఈ గ్రామంలో కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని కూడా కుదువుకున్నారు.

గ్రామ మహిళామండలి అధ్యక్షురాలుగా శ్రీమతి గడల సరస్వతి, కార్యదర్శిగా శ్రీమతి తుళ్ళూరు కమల పనిచేస్తున్నారు. ఈ మండలికి గ్రామ మహిళా సభ్యులు ఎంతగానో తోడ్పాటునిస్తూ అభివృద్ధిని సాధిస్తున్నది.

[వి. వి.]

రు. 3 లక్షలతో తిరుపతి రోడ్ల వెడల్పు కార్యక్రమం

తిరుపతి, మే 12

తిరుపతి పట్టణంలో రు. 2½ లక్షలతో రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమం, రు. 3 లక్షలతో మహావీర సినిమాహాలు ప్రక్కన వున్న మైదానంలో మార్కెటు నిర్మించే కార్యక్రమం చేపట్టనున్నట్లు మున్సిపాలిటీ స్పెషల్ అధికారి శ్రీ శ్రీరాములు పత్రికల వారికి తెలిపారు.

పట్టణంలో గాంధీ రోడ్డులో వున్న మార్కెటు చాలా చిన్నదిగా వుండి ఇబ్బంది కలిగిస్తోంది ఈ సమయంలో రెండవ మార్కెటు నిర్మాణం అవసరమైందని అయన చెప్పారు. 1977 78 బడ్జెటు ప్రకారం రు. 74 42,487 ఆదాయం, ఖర్చులు రు. 60 16 790 వుంటుందని చెప్పారు.

(వి. వి.)

స్థానికోద్యోగుల ప్రాంతీయకరణ రద్దుకు ఎన్. జి. ఓ.ల డిమాండ్

మే 27న డిమాండ్ల దినం పాటించాలని పిలుపు

హైదరాబాదు, మే 12

తక్షణ సమస్యల పరిష్కారానికై ఈ నెల 27 న భోజన విరామ సమయంలో ప్రదర్శనలు జరిపి డిమాండ్ల దినం పాటించాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. అసోసియేషన్ నిర్ణయించింది.

డిమాండ్ల సాధనకు దశలవారీ కార్యక్రమంలో ఇది ప్రారంభమని యిక్కడ సమావేశమైన అసోసియేషన్ కార్యవర్గం పేర్కొంది

సచివాలయ స్థాయి కేంద్ర తెచ్చిన స్థానికోద్యోగుల ప్రాంతీయకరణ పథకం పేలవాది తీవ్రతరకు వినాశకరంగా తయారయింది. తన్మూలం జిల్లాలు (పొందే ఉద్యోగులు రాష్ట్రంలో ఒక మూలనుండి మరో మూలకు తరలిపోవాల్సి వస్తోంది పైగా ఇది వారి సమోషన్ అవకాశాలను దెబ్బతీస్తోంది. మొత్తం ఉద్యోగులు సంకుచితమైన ఒంటెద్దు దురహంకారాన్ని, అనారోగ్యకరమైన శత్రుత్వాలకు కలిగిస్తోంది. జిల్లాలలో, రి కూటమెంటులలోనూ "స్థానిక" అనేవాదానికి ఉన్న అస్పష్టతలు పోరాటాలు నిర్వచనాలవల్ల ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎమర్జెన్సీలో ఉద్యోగులపై అనేక అత్యాచారాలు జరిగాయి అన్నిటినిమించినది 5 వేల మంది నిర్బంధ వసూలీ నిర్మాణ, పాతికెళ్లుగా పేర చేసిన ఉద్యోగులినాడు వీధినపడ్డారు వారి అసమర్థత అనేతితి అంచనాపైనే కొలబద్దలుగానీ. సూత్రాలుగానీ లేవు ఇంకా కదువుపత్రం ఇంటి అద్దె ఎలవెన్స్ సమస్యలున్నాయి.

అసోసియేషన్ సమర్పించిన 23డిమాండ్ల పత్రంలో ఆ అంశాలున్నాయి

దరలు తగ్గించాలి స్థానికోద్యోగుల ప్రాంతీయకరణ రద్దుచేయాలి నిర్బంధంగా ఉద్యోగ విరమణ చేయించిన వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలి కదువుపత్రాన్ని డియర్‌నెస్ పేగా మార్చాలి ఉద్యోగులపై పోలీసు అత్యాచారాలనుగురించి న్యాయవిచారణ జరపాలి. ప్రభుత్వోద్యోగులందరికీ బోనస్, నిర్బంధ డిపాజిట్ కోత తీసి వెళ్లించాలి.

గుంటూరు జిల్లా పౌర హక్కుల రక్షణ సదస్సు

గుంటూరు మే 12

ఈనెల 8 వ తేదీన గుంటూరు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తల సమావేశం ఇక్కడ శ్రీ జి. వి. యస్. నరసింహారావు అధ్యక్షతన జరిగింది సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చ జరిగిన మీదట గుంటూరు జిల్లా పౌర హక్కుల రక్షణ సదస్సును జూన్ 5 వ తేదీన గుంటూరులో జరుపుటకు నిశ్చయించారు సదస్సు నిర్వహణ నిమిత్తం శ్రీ జి వి. యస్. నరసింహారావు అధ్యక్షులుగా, శ్రీ పెండ్యాల సత్యనారాయణ (అడ్వొకేటు) శ్రీ కె రాజేంద్ర ప్రసాద్, పొన్నెకల్లుకు చెందిన శ్రీ రామమోహేశ్వరరావులు కార్యదర్శులుగా నాగం నరసింహారావు వావిలాల వీరభద్రరావు డా॥ శివరామకృష్ణారెడ్డి యస్. కన్నయ్యలాల సభ్యులుగా ఎన్నుకుగా ఒక అహ్వాన సంఘం ఎన్నుట అయింది శ్రీయుతులు సి.వి.కె. రావు యస్ వి కృష్ణయ్య వై. కోటేశ్వరరావు, డా॥ రత్నాలు, కాకా జనార్దన రావు, శ్రీమతి కె ఈశ్వరమ్మ ప్రభృతులను సదస్సుకు ఆహ్వానించాలనికూడా నిర్ణయించడ జరిగింది.

చిలకలూరిపేటలో సారస్వత సభ

చిలకలూరిపేట మే 12

ఈనెల 7వ తేదీన సారస్వత సమితి ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాలులో సారస్వత సభ జరిగింది. సభకు స్థానిక మహిళా మండలి కార్యకర్త శ్రీమతి వాణీ రంగారావు అధ్యక్షత వహించారు కవిసమ్రాట్ విశ్వనాథ రచయిత శ్రీ పెద్దిబొట్ల సుబ్బరామయ్య పాల్గొని "సమాజంలో రచయిత"దాధ్యత అనే అంశంపై ప్రసంగించారు.

స్థానిక కోటరీ అధ్యక్షులు శ్రీ పోపేటల్లి సాంబయ్య అధునిక కవితా రీతులను గూర్చి వివరించారు సారస్వత సమితి ఆశయాలను శ్రీ యం మధుసూదనరావు వివరించారు సారస్వత సమితి ప్రధాన కార్యకర్త శ్రీ పి వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు

రేడియో

ఆదివారం . మే 15
శక 1899 వ. వైశాఖ 25

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం: 6.55 నెల్లూరు జిల్లాసమాచార లేఖ: 7 15 జానపద గేయాలు: 7-45 చిత్రసీమ: 9-45 చిత్రసీమ: 19.10 ప్రసార సమాప్తి

ప్రసారము II

11.45 చిత్రసీమ: 12 05 విశాలాక్షి శివరాం, గానం: 3 00 బంగారు మనిషి రేడియో సంక్షిప్త శబ్దచిత్రం: 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 విశాలాక్షిశివరాం గానం: 8.00 తీరుమానపుపాట: 9 30 కరెంట్ ఎఫైర్స్: 10.00హరికథ: 11 00 ప్రసారసమాప్తి

విజయవాడ

ప్రసారము I

5-55 వందేమాతరం: 6.55 జిల్లా సమాచార లేఖ: 7 15 జానపద గేయాలు: 7.30 వెలుగులు: 7.45 చిత్ర తరంగిణి: 10 10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11 45 చిత్ర తరంగిణి: 12.10 వి రామచంద్రరావు వయొలిన్ ఎ గోపాలం. మృదంగం: 3.00 సంక్షిప్త శబ్దచిత్రం: 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 బుర్రకథ / భజనావళి 8 00 యువవాణి. 9 15 భారత సంగీతం 9 30 కరెంట్ ఎఫైర్స్: 10 00 దర్శన సంకలన శాస్త్రిచే కథా కాలక్షేపం: 11.10 ప్రసార సమాప్తి.

10 పైసలతో చికిత్స

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ మే 12

గ్రామీణ ఆసుపత్రులలో అవుట్ పేషంట్‌గా చికిత్స చేసేందుకు ఎవరివద్దా 10 పైసల కంటే ఎక్కువ వసూలు చేయకుండా చూడాలని రాష్ట్రాల ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆదేశించినట్లు ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ నేడిక్కడ చెప్పారు

చికిత్స చేసేందుకు ఆస్పత్రులలో ఏటను పెంచుతున్నట్లు కొన్ని రాష్ట్రాల నుండి వార్తలందుకున్నదృష్ట్యా కేంద్రమంత్రిత్వశాఖ ఈ ఆదేశాలు పంపినట్లు ఆయన చెప్పారు

అత్యవసర పరిస్థితి కాలంలో స్టెరిలైజేషన్ ఆపరేషన్ల వలన మరణించినట్లు రుజువైన కేసులలో నష్ట పరిహారాన్ని ఎలాంటి ఆలస్యంలేకుండా చెల్లించేదుకు తన మంత్రిత్వశాఖ చూస్తుందని శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పారు.

మొరార్జీ ఆటోగ్రాఫ్‌కై అంధురాలి పట్టుదల

న్యూఢిల్లీ, మే 12

అంధురాలయిన ఒక మహిళ నేడు ప్రధాని మొరార్జీదేశాయ్ ఆటోగ్రాఫ్‌కై పట్టుబట్టి కొంతసేపు వాగ్వివాదం తర్వాత ఆటోగ్రాఫ్ సంపాదించింది.

ఒరిస్సాలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఆమె నేడు మొరార్జీ యింటికి వచ్చి ఆటోగ్రాఫ్ కోరగా "నీవు దానిని కదువలేవు దా ఆటోగ్రాఫ్ ఎందుకు" అని మొరార్జీ సూచించాడు, కాని దానికి "కాదు కొసం వుంచుకొంటానని తాను భారీ నేత గాళ్ళకు మాత్రమే ఆటోగ్రాఫ్ యిస్తానని మొరార్జీ అన్నారట. కానీ చివరకు ఆటోగ్రాఫ్ యిచ్చి వంపాడు.

డిటెన్షన్‌కు గురైన విద్యార్థుల సమస్య

హైదరాబాదు, మే 13

కొన్ని ప్రైవేటు స్కూళ్ళలో తగిన హాజరులేని విద్యార్థుల డిటెన్షన్ విషయమై హైదరాబాదు నగర విద్యాధికారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

డిపార్టుమెంటు నిబంధనల ప్రకారం పాఠశాల పనిదినాలు కనీసహాజరు 80 శాతం, పనికండరీ తరగతులు కనీస హాజరు 90 శాతం ఉండాలి. సుదీర్ఘమైన అనారోగ్యం వంటి అసాధారణ సందర్భాలలో 10 శాతం కాండోనేషన్ ఇచ్చేందుకు విద్యా సంస్థల అధినేతలకు అవకాశ ముంటుంది విద్యార్థికి 40 శాతం అపైన మార్కులు, వస్తే 5 శాతం కండోనేషన్‌ను ఆయా జిల్లా విద్యాధికారులు పరిశీలించవచ్చు.

8 వ తరగతిలో మరొక తరగతి విద్యార్థుల సమస్య ఉంది గత ఏడాది 7 వ క్లాసు పరీక్ష పరిణామాలను అలస్యంగా ప్రకటించడం వల్ల 8 వ తరగతి అడ్మిషన్‌లో జాప్యం జరిగింది కనుక హాజరు లోటు వచ్చింది ఆ విషయమై వచ్చిన విజ్ఞప్తులను పరిశీలిస్తుంది,

ముఖ్య ప్రకటన

విజయవాడ నగరములో గుర్తింపు కార్డులు 1974 లో యివ్వబడినవి. వాటి గడువు తీరిపోయినది. 1974 నుంచి యిప్పటివరకు కార్డుల సంఖ్య బాగా పెరిగినది. పాత కార్డుల స్థానే కొత్తకార్డులు యిచ్చుట అవసరమైనది. అందుకుగాను 12-5-1977 నుంచి కుటుంబ సభ్యుల భోగట్టా సేకరింపబడును. విచారణాధికారులు వారిపై పర్యవేక్షణాధికారులు నియమితులైనారు. వారు చట్టరీత్యా సమాచారము సేకరించుటకును మరియు గృహస్తులనుండి ప్రమాణపత్రములను (డిక్లరేషన్లు) పొందుటకు అధికారము కల్గియున్నారు. గృహస్థులందరు వారితో సహకరించి వారి పని శీఘ్రగతిని కొనసాగించుటకై తోడ్పడుదురని ఆశించుచున్నాము.

2. కుటుంబ సభ్యుడనగా ఒకే కుటుంబములో నివశించుచూ, ఒకే వంటకములో పాల్గొనువాడని తెలుసుకొనవలెను. ఒకే కుటుంబమునకుచెందిన సభ్యులను కృత్రిమముగా విడదీసి ఒకటికంటె ఎక్కువ గుర్తింపు కార్డులను పొంద ప్రయత్నించుట చట్టవిరుద్ధము మరియు 1955 అత్యవసర వస్తువుల చట్టముక్రింద శిక్షకుతగినచర్యలగును. తాత్కాలికముగా వచ్చు బంధువులుగాని లేక కొద్దిరోజులు సెలవులు/వెకేషన్‌మీద వచ్చువుండువారు కుటుంబసభ్యులు కానేరరు. గృహస్థులందరు నిజమైన సమాచారముయిచ్చి సక్రమముగా కార్డులుపొందుదురని భావింపబడుచున్నది. అసత్య భోగట్టా యిచ్చినట్లు రుజువులయిన శిక్షపొందుటయేకాక కార్డుకూడ దొరకదు.

3. ముఖ్యముగా గమనించదగు విషయము కుటుంబసభ్యుల సంఖ్యనుబట్టి కార్డుమీద సరఫరాఅగు సరుకుల పరిమాణము ఆధారపడదు. కావున వున్నవారికన్న ఎక్కువ సంఖ్య లో చూపుట నిష్ప్రయోజనమేకాక శిక్షార్హమగును.

కలెక్టరు (సివిల్ సప్లయిస్)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కడప వారి కార్యాలయము

టెండరు నోటీసు

నెం 1/77 78/ఇ ఇ/సి డి.పి తేది 4-5-1977.

విడివిడిగా సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పి యస్ ఆర్ టి సి కడప వారిచే వారి కార్యాలయములో 30-5-77 మధ్యాహ్నం 2 గంటల వరకు 62 కాంట్రాక్టు పద్ధతిని ఎ పి యస్ ఆర్ టి సి రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు పి డబ్ల్యు డి [ఆర్ అండ్ బి] లో లేదా మునిసిపాలిటీలు మొదలగు కాంట్రాక్టర్లనుండి కోరబడునవని అయితే ఈ కాంట్రాక్టర్లు వారంతట వారే వార్షికోటేషన్‌తో రిజిస్టరు చేయించుకోవాలి టెండరు స్వీకరించిన మరుసటిరోజు సాయంత్రం 2.30 గంటలకు తెరువబడును టెండరుదార్లు లేక వారిచే అధికారము పొందిన ఏజెంట్లు హాజరు కావచ్చును.

క్ర. నెం.	పనిపేరు	ఇయం డి మొత్తం			పని పూర్తి చేయవలసిన కాలం	టెండరు డాక్యుమెంటు ఖరీదు
		సుమారు విలువ	టెండరుతో 1½ శాతం డిపాజిట్	అగ్రిమెంటు సమయంలో 1 శాతం డిపాజిట్		
1.	జమ్మలమడుగు డిపోలో డ్రైవర్ బ్యాటరీ ఎలక్ట్రికల్, పెయింటర్స్ రూములు 6" మందం వి పి పారింగులో నవీన నిర్మాణము.	రు 60 000/-	రు 900/-	రు 600/-	4 నెలలు	రు. 25-50
2	జమ్మలమడుగు డిపోలో డ్రైవర్ బ్యాటరీ ఎలక్ట్రికల్, పెయింటర్స్ రూములు 6" మందం వి పి పారింగులో నవీన నిర్మాణము.	74 000/-	1100/-	750/-	4 నెలలు	25-50
3	జమ్మలమడుగు డిపోలో సెక్యూరిటీ గార్డు రూము నిర్మాణము	20,000/	300/-	200/-	2 నెలలు	25-50
4	జమ్మలమడుగు బస్ డిపోకు ఫేజ్ II ప్రహరీ గోడ నిర్మాణం.	28 000/-	420/-	280/-	3 నెలలు	25-50
5	కడప బస్ డిపోకు వెనుక ప్రక్క ప్రహరీ గోడ నిర్మాణము	30 000/-	450/-	300/-	2 నెలలు	25-50
6	కడప బస్ స్టాండుకు ప్రహరీ గోడ నిర్మాణము.	45 000/-	675/-	450/-	2 నెలలు	25-50
7	జమ్మలమడుగు బస్ డిపోకు ఎలక్ట్రిఫికేషన్ ఏర్పాట్లు చేయుట	30 000/-	450/-	300/-	2 నెలలు	25-50

1 టెండరు డాక్యుమెంట్ల నమూనా కొరకు టెండరు డాక్యుమెంట్లు ఖరీదును స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కడప మీద డిమాండ్ డ్రాఫ్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ పి యస్ ఆర్ టి సి, కడప వారి పేర తీసి దరఖాస్తుకు జతపరచి లేదా నేరుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ పి యస్ ఆర్ టి సి, కడప వారి కార్యాలయములో చెల్లించి, రసీదు దరఖాస్తుకు జతపరచి ఈ క్రింద తెలియజేయ ఇడిన తేదీ లోపల చేరునట్లు పంపాలి టెండరు డాక్యుమెంట ఖరీదు తిరుపరచని లేదా ఈ క్రింద తెదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు.

2 టెండరు డాక్యుమెంట ఖరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు.

3. టెండరు షెడ్యూళ్ళ నమూనా కొరకు టెండరు షెడ్యూళ్ళ ఖరీదులో దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ పి యస్ ఆర్ టి కడప వారి కార్యాలయములో స్వీకరించుటకు ఆఖరు తేది 20-5-1977.

4 టెండరు షెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ పి యస్ ఆర్ టి సి, కడప వారి కార్యాలయమునుండి 26-5-77 నుండి 28 5-1977 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో (ఉదయం 9-30 గంటల నుండి సాయంత్రం 4 00 వరకు) పొందవచ్చును

5 ఇయం డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ పి యస్ ఆర్ టి సి కడప వారి పేర కడపలో చెల్లింపబడునట్లు డిమాండ్ డ్రాఫ్టుద్వారా చెల్లించాలి.

6 ఇయం డి. క్రింద మనియార్డర్లు చెక్కులు, బ్యాంకు గ్యారంటీలు లేక యే యితర గ్యారంటీలు అంగీకరింపబడవు

7 ఒక అన్న రూపాయల పని వరకు విడుదల్యోగ ఇంజనీర్లు రిజిస్టెర్ చేయుబడిన ఇంజనీర్ల స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌గా రిజిస్టర్ కాబడిన సంస్థలు మరియు కాంట్రాక్టు వారు ఇయం డి. చెల్లింపనవసరంలేదు.

8 ఇతరుల నుండి ఇయం డి లేకుండా వచ్చిన టెండర్లు నిరాకరింపబడును.

9 ఎట్టి కారణము తెలుపకనే ఏ టెండరు నయినా లేక అన్ని టెండర్లు నిరాకరించు అధికారం క్రింది సంతకం దారుడిదు

10 టెండరుదార్లు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు టెండరుకు జతపరచ వలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఎ. పి. యస్. ఆర్. టి. సి.,
కడప.

APSRTC 139/77



విశాలాంధ్ర విద్యాన సమితి పరపున ప్రింటర్స్, అండ్ పబ్లిషర్స్ : టి. వెంకటేశ్వరరావు, విడుదల : పి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 3118/57.